తక్షణబట్టెట్ - యెక్షణపలితం
ఆంధ్రపత్రికలో
ప్రతి బుధవారం
"విపణివీధి"
మీ ప్రకటనలు యివ్వండి

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd H/VJ No. 49 — విజయవాడ — మంగళవారం — 28-7-1981 — సంపుటం: 68 — సంచిక: 116 — పుటలు: 6 — వెల: 45 పైసలు —

ఖరీఫ్ లాటరీ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ
మొత్తము బహుమతుల విలువ రూ 6,00,000
3 మొదటి బహుమతులు
రూ.1,00,000 చొప్పున
పదిహేనురోజులకొకటి
ప్రతినెలలో 3 మరియు 23 తేదీలలో
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

కలైడోస్కోప్

పక్కవాటాలో ప్రశాంత వాతావరణం ఏర్పడడానికి కారణం - వాళ్లు కాళీ చేసారు!

★ అత్త అఘాయిత్యం

అత్తా కోడళ్ల తరగవులు మన సామాజిక జీవనంలో ఒక భాగమైపోయాయి. తగవులతో ఆగితే ఫరవాలేదు. చిలికి చిలికి గాలివాన అయినట్లయితే మనుషుల ప్రాణాలకే ప్రమాదం వస్తే ఏమనాలి ?

ఎక్కువ కట్నం తేలేదన్న కారణంతో ఢిల్లీలోని వో అత్తగారు కోడలిని పాడిచేయడం ప్రారంభించింది. ఆ పాడిపని తారాస్థాయికి చేరి శనివారం 26 వ తేదీన కోడలిపై కిరోసిన్ పోసి నిప్పంటించింది. అయితే ఆమె ఆసుపత్రిలో కోలుకుంటున్నదనీ ఆమెకు ప్రాణహాని విరమించి అయింది. పోలీసులు కేసు నమోదుచేసి తదుపరి చర్యలు తీసుకున్నారు.

★ మట్కా జూదం పరార్

వందలా ! వేలా ! రోజుకు 50 లక్షలరూపాయల మేరకు జూదం సాగేది. ఎక్కడో మారు మూలకాదు ఇండోర్ నగరంలో మరి మట్కా అంటే అంత మోజు, నెంబరులాట.

పోలీసువారు దీనిని పీరి ఆట కట్టించాలనుకున్నారు. అంతేగట్టిగా రెండువారాలు దాడులు చేశారు. మట్కా లేకుండా పోయిందని పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆశోక్ పటేల్ చెప్పారు.

ఈ మట్కాజూదం సాగుతున్నపుడు పోలీసువారికి నెలవారీ 15 లక్షల రూపాయలు మామూలు ఉండేదని ఒక ప్రచారం అది నిరాధార మైందని కూడా శ్రీ పటేల్ అన్నారు. జూదం సాగుతున్నపుడు స్థానిక దిన పత్రికలలో అడ్వర్టైజుమెంటులు ఉండేవి.

అయితే మరి నాలుగు రోజులుగా అలాంటివి ఏవీ కానరావడం లేదు.

★ గట్టి కాంక్రీటు

మామూలు కాంక్రీటు కంటే సమానం 30 శాతం ఎక్కువ పటిష్ఠంగావుండే కాంక్రీటును నిర్మించే క్రొత్త పద్ధతిని జపానులోని రిచ్ ఇంజనీరింగ్ కంపెనీ వారు కనుగొన్నారు. ఈ పద్ధతిని ఎస్. ఎస్. సి. (సాండ్ ఎన్వలోప్డ్ ఎత్ సిమెంట్) పద తిఅని పిలుస్తారు. ఈ పద్ధతిలో తయారయ్యే కాంక్రీటునకు మామూలు కాంక్రీటు కంటే 120 శాతం నుండి 220 శాతం వరకు భారకంపాలను తట్టుకుని నిలిచే శక్తి ఎక్కువగా వుంటుంది. ఈ పద్ధతికి అదనంగా సిమెంట్ అవసరం వుండదు. ఈ పద్ధతిలో ఇసుకను సిమెంట్, తదితర పదార్థాలతో కలిపి, నాక్యూం ప్రెస్ ద్వారా గాలిని తొలగిస్తారు. ఇదే పద్ధతిని ప్రయోగించి మార్టారు రెడీ మిక్స్డ్ కాంక్రీటు, షాట్ క్రీటు లను కూడా తయారు చేయవచ్చును. షాట్ క్రీటును పగుళ్ళు, బొరియలను పూరించడానికి వుపయోగిస్తారు. భూకంపాలను తట్టుకోగల యీ కాంక్రీటు సామర్థ్యాన్ని నిపుణులు కూడా ఆమోదించారు.

[గ్లోబల్]

అత్యావసర సర్వీసులలో సమ్మెల నిషేధం

న్యూఢిల్లీ, జులై 27 : అత్యావసర సర్వీసులలో సమ్మెలను నిషేధించడానికి, నేరాలను ఎప్పటికప్పుడు విచారించడానికి (సమ్మరీ ట్రయల్స్) కేంద్ర ప్రభుత్వం నేడు అధికారాలను స్వీకరించింది

అత్యావసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్స్ పేరిట రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్స్ ఈ విషయంలో ప్రభుత్వానికి విస్తృతాధికారాలనిస్తున్నది

కేంద్ర మంత్రి వర్గం నిన్న రాత్రి సమావేశమై ఈ తీవ్ర చర్యను ఆమోదించింది. లండన్ బయలుదేరేముందు రాష్ట్రపతి ఈ ఆర్డినెన్స్‌పై సంతకం చేశారు.

రైళ్ళు, తంతి తపాలా, టెలిఫోన్లు, రేవులు, విమానాశ్రయాలు, బ్యాంకింగ్ సంస్థలు, పెట్రోలియం ఉత్పత్తి, శుద్ధి, పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా, పంపిణీ, పారిశుద్ధ్యం, కేంద్ర ప్రభుత్వం క్రింద ఉన్న ఆసుపత్రులు, రక్షణకు సంబంధించిన సంస్థలు మొదలయిన వాటిని అత్యవసర సర్వీసులుగా పేర్కొన్నారు.

ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి తీసుకోవలసిన చర్యల సముదాయంలో భాగంగా అత్యావసర సర్వీసులలో సమ్మెల నిషేధానికి అధికారం స్వీకరణ విషయం కూడా ఆలోచనలో ఉన్నదని కొంత కాలంగా గట్టి వదంతి వ్యాపించి ఉన్నది. ఇప్పుడు రాష్ట్రపతి జారీ చేసిన ఈ ఆర్డినెన్స్ నేటి ఉదయం బహిరంగ పరచబడింది.

అదనపు కరవు భత్యంలో కొంత భాగాన్ని బిగబట్టడానికి, డివిడెండ్ల ప్రకటనను పరిమితం చేయడానికి ప్రభుత్వం-తొలుత చేసిన ఆలోచనలు జులై 10, 11 తేదీలలో తొలి విడత చర్యలు ప్రకటించినప్పుడు వాయిదా వేయబడ్డాయి. పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపు, బ్యాంకు వడ్డీరేటు ఒకశాతం పెంపు, యాభయివేల రూపాయలకు మించిన ఆదాయంగల వారికి నిర్బంధ డిపాజిట్ రేటు పెంపు, గుప్త ధనం తొలగింపునకు, ఆడంబర జీవనాన్ని అదుపు చేయడానికి అనువుగా ఆదాయంపన్ను శాసనం సవరణ ఈ చర్యలలో ఉన్నాయి.

పార్లమెంట్‌కు శాసనాధికారంగల అంశాలతో సంబంధం గల ఏ సర్వీసునయినా అత్యావసర సర్వీసుగా ప్రకటించడానికి కూడా నేటి ఆర్డినెన్స్ ప్రభుత్వానికి అధికారం యిస్తున్నదని దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది

సమ్మె అంటే ఏమిటో ఈ ఆర్డినెన్స్ నిర్వచించింది. ఏఅత్యవసర సర్వీసులోనయినా సమ్మెలను నిషేధిస్తూ ఉత్తర్వు జారీ చెయ్యడానికి ఈ ఆర్డినెన్స్ ప్రభుత్వానికి అధికారమిస్తున్నది. ఆ ఉత్తర్వు ఆరునెలల పాటు చెల్లుతుంది. దానిని మరి కొంత కాలం—మరో ఆరు నెలలకు మించకుండా-పొడిగించవచ్చు.

అక్రమ సమ్మె ప్రారంభించడం, లేదా సమ్మెలో పాల్గొనడం చేసిన వ్యక్తులకు శిక్ష లేదా జరిమానా విధించడానికి ఈ ఆర్డినెన్స్‌లో నిబంధన చేర్చబడింది.

అక్రమ సమ్మెకు వ్యక్తులను పురిగొల్పడం కూడా శిక్షార్హం చేయబడింది.అలాంటి వారిపై క్రమ శిక్షణా చర్య తీసుకోవచ్చు.

ఆర్డినెన్స్ పరిధిలోకి వచ్చే నేరాలు ప్రభుత్వం తనంత తానుగా చర్య తీసుకునే వర్గంలోకి వస్తాయి.

ఈ ఆర్డినెన్స్ స్థానే బిల్లు పార్లమెంట్ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టబడుతుంది.

కార్మికవర్గం కోర్కెలు కొన్నింటికి మద్దతుగా దశలవారీగా ఆందోళన సాగించాలని ఎనిమిది కేంద్ర కార్మిక సంఘాల ఎపెక్స్ సంస్థ కిందటివారం నిశ్చయించింది. ఇందులో ఎ. ఐ. టి. యు.సి., హెచ్. ఎం. ఎస్., సి. ఐ. టి. యు., మొదలైనవి వున్నాయి.

—:o:—



ప్రతిఘటనకు పిలుపు

న్యూఢిల్లీ, జులై 27 : అత్యావసర సర్వీసులలో సమ్మెలను నిషేధించడానికి సంబంధించి రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్స్‌ను పలువురు ప్రతిపక్ష నాయకులు, కార్మికనాయకులు, కార్మిక సంఘాలవారు నేడు కడు నిశితంగా విమర్శించారు. ఈ ఆర్డినెన్స్ "దారుణమయిన, ఘోరమయిన నియంత్రుత్వ పూరిత మయిన చర్య" అని వారు అభివర్ణించారు. కార్మిక వర్గం పై దాడికి, దౌర్జన్య ఉద్యమాన్ని అణచి వేయడానికి [illegible] ప్రయత్నాన్ని [illegible] కార్మికులు పాల్గొనడం [illegible] పెట్టి వంటదని అన్నారు

జ్యోతిబాసు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు కలకత్తాలో విలేకరులతో మాట్లాడుతూ ఎమర్జెన్సీని లాంటిది పూర్తి కంగా ప్రకటించకుండా ఎమర్జెన్సీని విధించినట్లయిందన్నారు. కేంద్ర ఆర్డినెన్స్ గురించి రాష్ట్రమంత్రివర్గం రేపు చర్చించి, ఒక తీర్మానాన్ని చేస్తుందని ఆయన చెప్పారు.

ఆర్థిక సంక్షోభం తీవ్రమయినప్పుడు కార్మికవర్గం మొదటగా దానికి గురిచేయబడుతున్నారని దేశ సమస్యల పరిష్కారానికి [illegible] కాకుండా [illegible] ఆన్నారు.

యిచ్చారు.

భారత ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్ కొచిన్‌లో ఒక ప్రకటన చేస్తూ "క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి ఏదో ఒకటి తీసుకోవలసివుందని, అయితే ఆర్డినెన్స్ తీవ్రమయిన చర్య అని అన్నారు. దేశంలో కార్మికోద్యమాన్ని దెబ్బ తీయడానికి ఇది దారి తీయవచ్చు నని ఆయన చెప్పారు.

జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] ఢిల్లీలో [illegible] ఆర్డినెన్స్ కార్మికుల పాల్గొనడం పై గొడ్డలి పెట్టు వంటదని అన్నారు

యిచ్చారు.

ఎమర్జెన్సీ పై పోరాడి అణచివేతకు గురయిన [illegible] ఆర్డినెన్స్ ప్రకటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆరుగురు ఎం. ఎల్. ఏ. లు సమిష్టిగా సోమవారం ఒక ప్రకటనచేశారు. మొదటి సంవత్సరాలలో వలెనే ఈ ఏడు కూడా తగినంత సాగునీరు వదలి నాట్లు త్వరగా వడేందుకు తోడ్పడవలసిందని వారు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తి చేసిన ఎం. ఎల్. ఎ. ల పేర్లు. సర్వ శ్రీ అవుదాత వెంకటేశ్వర్లు, సొర బాల సత్యనారాయణ, ఎస్. సాంబయ్య, జి. మల్లికార్జునరావు, ఆర్. సుబ్బారావు, జి. రామస్వామిరెడ్డి.

"వేయి మంది మరణించలేదు"

జైపూర్, జులై 27— రాష్ట్రంలో యిటీవల వర్షాలు, వరదలవల్ల వేయ్యిమంది మరణించారని వచ్చిన వార్త పచ్చి అబద్ధమని రాజస్థాన్ముఖ్యమంత్రి శ్రీ శివచరణ్‌మాథుర్ నేడు ప్రకటించారు.

వరదబాధితులను భయకంపితులను చేయడానికి వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి ఈ వార్త ఉద్దేశించబడిందని ఆయన అన్నారు.

ఇప్పటివరకు 96 మంది మరణించారని, 218 మంది జాడ తెలియడంలేదని ఉరుసు చెప్పారు.

"వేడి"గా వుండే పార్లమెంట్ వర్షాకాల సమావేశం

న్యూఢిల్లీ, జులై 27 : ఆగస్టు 17నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశం వాగ్యుద్ధాలతో "వేడిగా" ఉండేటట్లు కనిపిస్తోంది.

ముఖ్యంగా అత్యావసర సర్వీసులలో సమ్మెలను నిషేధించడానికి ప్రభుత్వానికి అధికారాన్ని సంక్రమింప చేసే ఆర్డినెన్స్‌తో సహా తొమ్మిది ఆర్డినెన్స్‌లు జారీ అయివున్న పరిస్థితులలో పార్లమెంటు సమావేశం కానున్నది.

పార్లమెంటుఉభయ సభలు ఆగస్టు17న సమావేశం కావాలని, రాష్ట్రపతి ఉత్తర్వు చేశారు. సెప్టెంబరు 18 వరకు ఈ సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది.

సమ్మెలను నిషేధించేఆర్డినెన్స్‌కు జనతా, బి. జె.పి., కాంగ్రెసు యు, మిగిలిన ప్రతిపక్షాలు గట్టి ప్రతిఘటన యిచ్చే సూచన కనిపిస్తోంది.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ప్రభుత్వం యిటీవల తీసుకున్న ఆర్థిక చర్యలపై కూడా పార్లమెంటు చర్చిస్తుంది. ఆరవ ప్రణాళిక పత్రంపై పార్లమెంటు ఉభయ సభలలో చర్చ జరగబోతున్నారు.

"ద్రవ్యోల్బణ నిరోధక చర్య మాత్రమే"

న్యూఢిల్లీ, జులై 27 : ద్రవ్యోల్బణం అదుపు చేసే ఆర్థిక చర్యలలో భాగంగా అత్యావసర సర్వీసుల్లో సమ్మెల నిషేధం ఆర్డినెన్స్ విధించబడిందని, పెద్ద సమ్మెలేవో రానున్నాయనే ఉద్దేశంతో విధింపబడినట్టిది కాదని తెలియచ్చింది.

నిజానికి వాణిజ్య సరళత పరిస్థితి మెరుగయిందని, డీసెలు వినియోగం తగ్గిందని ఇది కార్మికవర్గంలో ఆనుకూల సానుభూతిని పెంచే తాలుగా ప్రభుత్వం పరిగణిస్తోందని తెలియవచ్చింది.

అత్యావసర సర్వీసులలో వ్యక్తిమయినా ఆటంకాన్ని మెరుగు సరచడానికే తాజా ఆర్డినెన్స్ విధించడం అవసరమని భావించబడింది.

ప్రభుత్వం ఈ ఆలోచనకు రావడానికి దారి తీసిన వాటిలో ఢిల్లీలో సన్నకారు సమస్యపై కొద్దిమంది బ్యాంకు ఉద్యోగుల క్లియరింగ్ హౌస్ కార్యకలాపాలను భంగం చేయడం, ఉత్తర భారతంలో విద్యుత్ ఇంజనీర్లు సమగ్ర జీతాల స్కేళ్లు కోరుతూ నిబంధనల మేరకు పని పద్ధతి సాగించడం ఉన్నాయి.

ఈ ఆర్డినెన్స్ ఉద్దేశం కార్మికవర్గాల మనులిక హక్కులను హరించి వేయడం అని ప్రతిపక్షాలు దెంటనే వ్యాఖ్యానించాయి.

ఈ ఆర్డినెన్స్‌ను ఉప సంహరింప జేసేందుకు కార్మిక సంఘాలు రాజకీయపార్టీలు ప్రజాస్వామిక వ్యవస్థ ఏకమై ప్రయత్నిస్తరాలని మార్క్సిస్టు పార్టీ అన్నది.

ఇది చాలా తొందరపాటు అభిప్రాయమని పారిశ్రామిక సంబంధాల నిర్వాహకులు భావిస్తున్నారు. కార్మిక సంఘాలు దేశాన్ని రాచిరంపాన పెడుతున్నాయని కాంగ్రెసు [ఆ] ఎం.పి. ఒకరు కంగారుగా అన్న మాటతో కూడా వారు ఏకీభవించలేదు.

ఈ ఆర్డినెన్స్ ప్రభుత్వానికి కేవలం అధికారం దత్తంచేసేది మాత్రమేగాని, ఈ పాయింత్రం వరకు ప్రభుత్వం ఏ దుష్పిన్నట్టు సమ్మెగాని, సమ్మె నోటీసుగాని ఎట్టి నిబంధనగా ప్రకటించలేదు.

ఆలిండియా లోకో సిబ్బంది సంఘం, దక్షిణ రైల్వే ఉద్యోగుల యూనియన్, బొకారో పోలీసు, తారాపూర్ అణుశక్తి సంస్థ ఉద్యోగుల సంఘం, తంతితపాలా పరిపాలనా విభాగ ఉద్యోగులసంఘం, కేంద్రీయ సచివాలయ కళ్ళాపారి సంఘం, ఢిల్లీ టాక్సీమన్ సమ్మె హెచ్చరికలను ఈ సందర్భంగా ప్రభుత్వం పరిగణించవచ్చు.

అస్సాంలో కూడా ఇదే మాదిరి ఆర్డినెన్స్ విధింపబడిన అనంతరం దాని స్థానంలో అత్యావసర సర్వీసుల నిర్వహణ[అస్మా] చట్టం చేయబడింది.

నూనెల ధరల పెరుగుదల

బొంబాయి, జులై 27: శాకనూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచడంతో బొంబాయి మార్కెట్‌లో నూనెలు, నూనె గింజలు ధరలు పెరిగాయి. కొబ్బరి నూనె ధర వది కిలోలకు వది రూపాయలు, వేరుశనగనూనె ధర రెండు రూపాయలు పెరిగింది.

బావిలో దిగిన ముగ్గురి దుర్మరణం

తాడేపల్లిగూడెం, జులై 27: తాడేపల్లిగూడెం తాలూకా చోడవరం గ్రామములో చెరకు తోటల మధ్య గల బావిలో దిగిన ముగ్గురు విషవాయువు సోకడంవల్ల మరణించారని తెలియవచ్చింది. పొటారును బయటకు తీయడానికి మొదట కొండపల్లి వెంకటేశ్వర్లు బావిలోనికి దిగి అక్కడి కక్కడే మరణించాడు. అతనిని పైకి తీయడానికి బసవరెడ్డి కృష్ణమూర్తి, కాశీ విశ్వేశ్వరరావులు దిగి వారు కూడా మరణించారు. ఇది విద్యుత్ ప్రమాదమువలన సంభవించినది కాదని, విషవాయువు వలన సంభవించినదని అనుకొంటున్నారు.

సాగర్ నీరు : ఆరుగురు శాసన భ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 27: నాగార్జున సాగర్ కుడి కాలువ క్రింద 14వ బ్లాకు వరకు సేద్యానికి అవసరమైన నీటిలో 65 శాతం మాత్రమే సమకూరి చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల నిరాశ వ్యక్తం చేస్తూ ఆరుగురు ఎం. ఎల్. ఏ. లు సమిష్టిగా సోమవారం ఒక ప్రకటనచేశారు. మెనుకటి సంవత్సరాలలో వలెనే ఈ ఏడు కూడా తగినంత సాగునీరు వదలి నాట్లు త్వరగా వడేందుకు తోడ్పడవలసిందని వారు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తి చేసిన ఎం. ఎల్. ఎ. ల పేర్లు. సర్వ శ్రీ అవుదాత వెంకటేశ్వర్లు, సొరబాల సత్యనారాయణ, ఎస్. సాంబయ్య, జి. మల్లికార్జునరావు, ఆర్. సుబ్బారావు, జి. రామస్వామిరెడ్డి.

అక్టోబర్ 18న శాసన మండలికి ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 27 : స్థానిక సంస్థల నుంచి శాసనమండలికి జరిగే ఎన్నికలు అక్టోబర్ 18న జరుపడానికి ఎన్నికల సంఘం అంగీకరించినట్లు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య నేడిక్కడ తెలియజేశారు.

ఈ ఎన్నికల నోటిఫికేషన్ సెప్టెంబరు 16వ ప్రకటించబడుతుంది. నామినేషన్లకు ఆఖరుతేది సెప్టెంబరు 23, పరిశీలన 24; ఉపసంహరణ సెప్టెంబరు 26వ తేదీలోపల చేసుకోవచ్చు. శాసన మండలిలో 31 స్థానాలకు ఎన్నికలు జరగవలసి వున్నది.

బాలకొండ, పర్వతపూర్ శాసనసభ నియోజక వర్గాలకు నవంబర్ చివరి వారంలోగాని డిసెంబర్ మొదటివారంలోగాని ఉపఎన్నికలు జరుపాలని రాష్ట్రప్రభుత్వంతాత్కాలికంగా నిర్ణయించినదని ముఖ్యమంత్రి తెలిపారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్ భాస్కర్ రావు రాజీనామా లేఖపై ఎన్ని ప్రశ్నలువేసినా సమాధానం లభించకుండా ముఖ్యమంత్రి దాటవేశారు. ఈ విషయంలో పత్రికలలోని వార్తలవల్లనే తాము తెలుసుకోవలసి వచ్చిందని అయన అన్నారు. మరి కొలువోలు సమస్య గురించి, ఉభయ పార్టీల ఇక్కట్లు పమ్ముకోగలిగిన తీర్మానంతో తాము చర్చించి నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథమిశ్రా అన్నారు

కేశవరావుకు విద్యాశాఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 27 : కొత్తగా నియమించబడిన మంత్రి శ్రీ కె. కేశవరావుకు విద్యాశాఖను కేటాయించబడినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ప్రస్తుత విద్యాశాఖ మంత్రి శ్రీ భవనం వెంకట్రామారెడ్డికి ఆర్థిక, ప్రణాళిక, క్రీడ శాఖలు కేటాయించబడుతున్నట్లు ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

ప్రస్తుతం ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ కె. ప్రభాకర్ రెడ్డికి సంక్షేమశాఖ అప్పగిస్తారని చెబుతున్నారు.

సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి మధ్యతరహా నీటి పారుదలశాఖ కేటాయించబడవచ్చునని చెబుతున్నారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం, విస్తరణ, ప్రదేశ్ కాంగ్రెసు కొత్త అధ్యక్షుని నియామకం గురించి చర్చించేందుకు ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ఆగస్టు 2వ తేదీ తర్వాత న్యూఢిల్లీ వెడతారని అంటున్నారు.

రాజీ కృషి

శ్రీ భాస్కరరావు రాజీనామా అవసరం గురించి నేటిరాత్రి 8 గంటలవరకు ఎలాంటి వార్త రాలేదు.

ముఖ్యమంత్రిని, శ్రీ భాస్కరరావుకుమధ్య రాజీ సాధించడానికి సర్దుబాటు చేయడానికి కొంత మంది కాంగ్రెసు [ఆ] నాయకులు నేడు ముఖ్యమంత్రితో సమావేశాలు జరిపినట్లు తెలిసింది.

నాదెండ్ల రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 27 : వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు తమ మంత్రి పదవికి రాజీనామా చేస్తూ సోమవారం ముఖ్యమంత్రికి లేఖ పంపారు.

ముఖ్యమంత్రి కోరికపై తాము పదవికి రాజీనామా చేశామని, ఆ విషయంలో ఎటువంటి వ్యాఖ్య చేయదలచలేదని శ్రీ భాస్కరరావు తమ నివాసంలో ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. శ్రీ భాస్కరరావు ఉల్లాసంగా ఉన్నారు. ఏమి జరుగుతుందో వేచి చూద్దామనే ధోరణిలో ఆయన ఉన్నట్టు కనిపించింది.

శ్రీ భాస్కరరావును మంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా ముఖ్యమంత్రి కోరినట్లు ఆదివారం అర్ధరాత్రి సమాచారం అందింది. ఈ హఠాత్పరిణామం రాజకీయ వర్గాలకు తీవ్ర సంచలనాన్ని కలిగించింది. మరికొంత మంది మంత్రులకుకూడా ఉద్వాసన జరుగుతుందనే ప్రచారం రాజధానిలో బాగా వినిపిస్తోంది.

శ్రీ అంజయ్య రాజీనామా చేయవలసిందని కోరిన మొదటి మంత్రి శ్రీ భాస్కరరావు.

శ్రీ భాస్కరరావు 1978 ఫిబ్రవరిలో డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గంలో సహాయ మంత్రిగా చేరారు అయన ఘనుడు న్యాయశాఖను నిర్వహించారు. తర్వాత డాక్టర్ చెన్నారెడ్డితో అత్యంత సన్నిహితుడు కాగా, ఆయన హయాం క్లిష్టమైన స్థాయికి చేరుకుంది. తర్వాత వాణిజ్య పన్నుల శాఖను కూడా డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ భాస్కరరావుకు అప్పగించారు. డాక్టర్ చెన్నారెడ్డితో విభేదాలు ఏర్పడగా శ్రీ భాస్కరరావుకు వాణిజ్య పన్నుల శాఖను తొలగించి, తూనికలు, కొలతల శాఖ యిచ్చారు.

శ్రీ అంజయ్య మంత్రివర్గంలో శ్రీ భాస్కరరావు ముందు లఘు పరిశ్రమల శాఖను, తర్వాత వ్యవసాయశాఖను నిర్వహించారు. ఆదివారం సాయంత్రం సైతం ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య తమ మంత్రి వర్గంలో ఎవరినీ తొలగించడం లేదని చెప్పి కొద్దిగంటల్లోనే శ్రీభాస్కరరావును మంత్రి వర్గం నుండి తొలగిరించవలసిందిగా కోరడం రాజకీయవర్గాలలో సంచలనం కలిగించింది. మంత్రిగా శ్రీ కేశవరావు ఆంధ్రాణం, శ్రీ భాస్కరరావు అవరోహణం ఒకే రోజు జరిగాయి. శ్రీ అంజయ్య తీసుకున్న నిర్ణయానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం పూర్తి సుముదత ఉన్నదని అంటున్నారు. శ్రీ అంజయ్య త్వరలో ఢిల్లీ వెళ్లవచ్చిన పిదప మంత్రి వర్గ పునర్నిర్మాణం జరుగుతుంది. ఆంధ్రప్రాంతానికి చెందిన మంత్రులకు మరి కొంత మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం ఇవ్వటంతోబాటు మంత్రుల శాఖల పునర్వ్యవస్థీకరణ కూడా జరుగుతుంది.

మంత్రిగా శ్రీ కేశవరావు ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, జులై 27: శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. కేశవరావు రాష్ట్ర మంత్రిగా రాజభవన్‌లో సోమవారం మధ్యాహ్నం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

రాజభవన్ దర్బారు హాలులో నిరాడంబరంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం శ్రీ కేశవరావు చేత మంత్రిగా ప్రమాణం చేయించారు.

ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య, పలువురు మంత్రులు, శాసనసభ్యులు, శాసనసభ సభాపతి శ్రీ కోన ప్రభాకరరావు, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ముఖర్జీ, మాజీ గవర్నరు శ్రీ బెజవాడ గోపాల రెడ్డి, పలువురు అధికార, అనధికార ప్రముఖులుహాజరయారు.

ప్రమాణస్వీకారం అనంతరం పలువురు అభిమానులు శ్రీ కేశవరావునుపూలమాలలతో ముంచెత్తారు.

రాష్ట్రపతి లండన్ యాత్ర

న్యూఢిల్లీ, జులై 27 : రాష్ట్రపతి శ్రీ ఎన్.సంజీవరెడ్డి ఎయిర్ ఇండియా జట్ విమానం అర్ధ పూర్ణంలో నేడు లండన్‌కు బయలుదేరివెళ్లారు. ఫ్రాన్స్ రాకుమారుని వివాహానికి హాజరవుతారు.

జాతి నివర్తతతో కొన్నాళ్లుగా సాగుతున్నా బ్రిటన్ పర్యటనకు రాష్ట్రపతి బయలుదేరి వెళ్లాడానికి విరమణగా కొంత మంది పాలం విమానాశ్రయ సమీపంలో బస్సు జెండాల ప్రదర్శన చేశారు.

ఈ రాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోను రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడారు.

జూన్ 29వ తేదీన విమానానికి హాజరవుతారు బ్రిటన్ రాణి యిచ్చే విందుకు ప్రధానిని చేయడానికి హాజరవుతారు.

ఆగస్టు మొదటి తేదీకి రాష్ట్రపతి తిరిగి వస్తారు.

రాష్ట్రపతి వెంట పదోంగి కార్యదర్శి శ్రీ ఆర్. డి. సాథే, అదనపు కార్యదర్శి శ్రీ వి.కె ధర్ ఉన్నారు.

బాంబు పేలుళ్ళు

పంజాబ్‌లో పేలుళ్ళు, వరి దురాక్రమణలు గుణ ప్రాంతాలకు పరిశీలించడం జరుగుతుందని సుప్రీం కోర్టు సూచించింది.

ఆరు వారాల తరువాత ఎల్.ఐ.సి. బోనస్ కేసు

న్యూఢిల్లీ, జులై 27! ఎల్. ఐ. సి. బోనస్ కేసులో మూడు అంశాలకు సంబంధించి వివాదాన్ని పరిష్కరించే అవకాశాలపై సుప్రీంకోర్టు సంప్రదింపు రాష్ట్రపతి కోరిన దరఖాస్తులు, సంబంధిత పార్టీల ఆరువారాలలోగా వ్రాతపూర్వకంగా తమ విజ్ఞాపనలు తెలుపుకోవాలని సుప్రీం కోర్టు నేడు ప్రకటించింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్, న్యాయమూర్తి శ్రీ ఇ. ఎస్. వెంకట్రామయ్యలతో కూడిన డివిజన్ బెంచి ఈ ఉత్తర్వు జారీ చేసింది.

ఆరువారాల గడువు ముగిసిన తరువాత ఈ రిఫరెన్స్ కేసు విచారణ జరిగే తేదీని నిర్ణయించడం జరుగుతుందని కోర్టు ఉత్తర్వులో పేర్కొనబడింది.

కేంద్రప్రభుత్వానికీ, రాష్ట్రాల అడ్వకేట్ జనరల్స్‌కీ ఏప్రిల్ 23 వ కోర్టు వారు నోటీసులు యిచ్చారు. ఈ కేసులో లోక్యం నేనుకోదలచినవారు తమ దరఖాస్తులు పంపుకోవచ్చునీ, వారి దరఖాస్తులను గుణ ప్రాతిపదికపై పరిశీలించడం జరుగుతుందని సుప్రీం కోర్టు సూచించింది.

EDUCATIONAL

గ్రాడ్యుయేట్ కాలేరా? బి.ఎ / బి.కాం. "ఎంట్రన్స్" ఎట్టి విద్యార్హతా లేకుండా 20 సం.నిండినవారు ఒక్కసారి లో ఎంట్రన్స్ (AndhraUniversity) B.A/B.Com ఇంగ్లీషు తెలుగు మీడియంలో చదువ వచ్చును అత్యున్నత స్టాండర్డ్ బోధన శిక్షణ. తేలిక పద్ధతిలో వ్రాయబడిన నోట్సు! తక్కువ ఫీజు, విలువులకు ప్రాస్పెక్టస్ రూ 3 -ఎం ఓ Director,
Sree Laxmi Tutorials
Velpulavari St, WahabChowk,
Tenali - 522 201 (A P.)

కాపు,తెలగ,క్షత్రియ,రెడ్డి కులస్తులు,వివాహములు కొరకు మీ చిరునామాగల కవరు పంపుడి వివరములు వ్రాయండి వ్యయము గారలు పంపండి. కె. రాధాకృష్ణ, 8—2 1—11, ఎంబిటేరు. కింగ్ హెచాటల్ ఎదురువీధి, నిజామాబాద్—1

TELECOMMUNICATIONS ANDHRA PRADESH

డైరెక్టర్‌వారి కార్యాలయం, టెలికమ్యూనికేషన్స్,
గుంటూరు ఏరియా, గుంటూరు- 522007
గుంటూరు ఏరియాలో టెలిఫోన్ ఆపరేటర్ల నియామకం

ఇంజినీరింగ్ వెం, డివిజన్‌పేరు	ఖాళీలు OU	SC	ST	EX	PH	Total	గతరిక్రూట్‌మెంటులో ఇతర కులములకు చెందిన చివరిఅభ్యర్థి మార్కులు	దరఖాస్తులు పంపవలసిన చిరునామా
1. గుంటూరు సోన్ (గుంటూరు పట్టణం 20.కి.మీ. లోపు)	10	2	1	2	1	16	81.2	డివిజనల్ ఇంజినీర్, టెలిఫోన్స్ గుంటూరు—522007
2. గుంటూరు టెలి కమ్యూనికేషన్స్ (దాదాపు గుంటూరు రెవెన్యూ జిల్లా)	5	2	1	1	—	9	83.6	డివిజనల్ ఇంజినీర్, టెలి కమ్యూనికేషన్స్ గుంటూరు—522050
3. ఒంగోలు (దాదాపు ప్రకాశం రెవెన్యూ జిల్లా)	—	2	1	1	1	5	77.0	డివిజనల్ ఇంజినీర్, టెలి కమ్యూనికేషన్స్ ఒంగోలు—523050
4. కృష్ణ (దాదాపు కృష్ణా రెవెన్యూ జిల్లా, విజయవాడ పట్టణం మినహాయించి)	14	2	1	2	1	20	73 8	డివిజనల్ ఇంజినీర్, టెలి కమ్యూనికేషన్స్, మచిలీపట్నం—521001
5. భీమవరం (దాదాపు పశ్చిమ గోదావరి రెవెన్యూ జిల్లాలో తూర్పు ప్రాంతం)	4	1	1	1	1	8	75 6	డివిజనల్ ఇంజినీర్, టెలి కమ్యూనికేషన్స్, భీమవరం—534250
6. ఏలూరు (దాదాపు పశ్చిమగోదావరి రెవెన్యూజిల్లాలో పడమటి ప్రాంతం)	15	3	1	2	1	22	75.0	డివిజనల్ ఇంజినీర్, టెలి కమ్యూనికేషన్స్ ఏలూరు—534050

*OC: Other communities; SC Scheduled castes, ST. scheduled Tribes, Ex. Ex-Servicemen PH Physically handicaped persons.

ఖాళీలు మొత్తములో ఐదు.

ఊరు స్కేలు: రు. 260—8—300—ఇబి—8—340—10—360—12 420—ఇబి— 12— 480 మరియు అనుమతించబడిన అలవెన్సులు.

వయస్సు:— 1 జులై 1981 నాటికి 18 నుండి 23 సంవత్సరముల మధ్య (అనగా తేది 1—7—1963 కు మరియు 2—7—1958 కి మధ్య రెండు రోజులు చేర్చి కలుపుకొనియుండవలెను) గరిష్ట వయోపరిమితిని (i) షెడ్యూల్డ్ కులము / షెడ్యూల్డ్ తెగ వారికి 5 సంవత్సరములు, (ii) మాజీ సైనిక సిబ్బంది, డిపార్ట్‌మెంట్ పర్సన్స్ వంటి వారికి అమల్లో గల నిబంధనలనుసరించిన్నీ గరిష్ట వయోపరిమితిని సడలించబడును. డిపార్ట్‌మెంటులో టెలిఫోన్ ఆపరేటర్ల కేడరుకు తగ్గ స్థాయిలో పని చేస్తూ, 3 సంవత్సరముల పర్యేమ గలవారికి గరిష్ట వయస్సును 35 సంవత్సరముల వరకు అనుమతించెదరు

కనీస విద్యార్హతలు:— గుర్తింపబడిన ఒక బోర్డు లేదా యూనివర్సిటీ నుంచి మెట్రిక్యులేషన్ లేదా సమాన పరీక్షను ఉత్తీర్ణులై యుండవలెను.

ముఖ్య అర్హతలు — పాదరక్షలు లేకుండా కనీసము 1 45 మీటర్లు ఎత్తు వుండి సంతి శరీర ధార్ఢ్యత, కలర్ బ్లైండ్‌నెస్ వుండకూడదు. ఇంగ్లీషును మరియు స్థానిక భాషను ధారాళముగా మాట్లాడ గలిగి యుండవలెను

ఎన్నిక:— పై పరీక్షలో లభించిన మార్కుల శాతం ననుసరించి వుండును. హెచ్చు విద్యార్హతలకు లోపము మార్కులు కలుపబడును. కొన్ని ముఖ్య అర్హతలకు ఆప్టిట్యూట్ టెస్టుకు మరియు జనరల్ నాలెడ్జి—కమ్—ఇంక టెలిజెన్స్ టెస్టులోకూడ వీరుకృతార్థులు కావలెను.

గమనిక:— దరకాస్తుదారులు తమ పేర్లను తాను దరకాస్తు చేస్తున్న డివిజనుకు సంబంధించిన పరిధిలో గల ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలో పేర్లను నమోదు చేసుకొని యుండవలెను.

శిక్షణ: 3 నెలల శిక్షణ ఇవ్వబడును. శిక్షణ కాలములో నెలకు రు. 130 లు స్టయిఫండు యివ్వబడును. మొదటి బ్యాచికి 1982 జనవరిలో పిలుపు రావచ్చును.

దరకాస్తు చేయు విధానము:— సాధారణ కాగితముపై ఈ దిగువ వివరములతో దరకాస్తులను పంపవలెను.

(1) పూర్తి పేరు (2) పోస్టల్ అడ్రసు పూర్తిగా (3) పుట్టిన తేదీ (క్రీస్తు శకమును సరించి మెట్రిక్యులేషన్ లేదా సమాన పరీక్ష సర్టిఫికేట్‌లో నమోదు చేసినది) (4) (ఏ) షెడ్యూల్డ్ కులము / షెడ్యూల్డ్ తెగ పేరు (బి) మీరు మాజీ సైనికులా లేక అంగ వైకల్యము గలవారియితే వివరములు యివ్వవలెను. (5) విద్యార్హతలు— మెట్రిక్యులేషన్ లేదా సమాన పరీక్ష నుంచి మొదట పుత్తీర్ణులైన ప్రతి పరీక్ష, తీసుకున్న సబ్జక్టులు లభించిన మార్కులు ప్రతి సబ్జక్టులో, మొత్తం మార్కులు, మార్కులు గణించు నాతం, యూనివర్సిటీ లేదా బోర్డు పేరు (6) [ఎ] మీరు పనిచేయు రిక్రూటింగ్ ఏజెన్సీ కోరుతున్నారా (బి) ఏ వర్గము క్రింద [7] అభ్యర్థి పరిశీలనకు కోరుకుంటున్న డివిజన్ పేరు (8) రిజిస్ట్రేషను నెంబరు, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజ్ పేరు మరియు రద్దయిన రెజిస్ట్రేషన్ తేదీ, (9) అభ్యర్థి సంతకం, తేదీ.

పంపవలసిన చిరునామా:— 3 నుండి 5 మరియు 6 (ఏ) అను సంబంధించిన వివరములకు డిక్యుమెంటరి రుజువులు మరియు అభ్యర్థి ఎత్తును, కలర్ బ్లైండ్‌నెస్ లేనిది ఒక రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనరుచే యివ్వబడిన మెడికల్ సర్టిఫికేట్, స్వంత అడ్రసు వ్రాసి స్టాంపులు అంటించబడిన, 22.5 x 10 సెం.మీ. సైజు కవర్లు రెండు. దరకాస్తు ఫారం పైన అభ్యర్థి సంతకంతో ఒక పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాము అంటించవలెను. విడిగా అటువంటి ఫోటోనే మరొకటి దరకాస్తుకు జతపరచి పంపవలెను.

గమనిక:— (1) దరకాస్తుతోపాటు ఒరిజినల్ సర్టిఫికేట్లను తర్వాత కోరినప్పుడు చూపవలెను. వానినిదరకాస్తులోపంపిణీచేసి పరిశీలించడం మరియు అవసరమైతే సర్టిఫికేట్లు యిచ్చినఅధికారులను,వాటినిజాబితానిగార్సి తెలుసుకొనే తనరకు వుంచుకొనబడును. (2) దరకాస్తు వుంచిన కవరు పైన "టెలిఫోన్ ఆపరేటర్స్ కేడరులో నియామకమునకు దరకాస్తు" అని స్పష్టంగా పెద్ద అక్షరములలో వ్రాయవలెను.

(3) దరకాస్తులు స్వీకరణకు ఆఖరు తేది. 14—8—81.

davp 711 (230)81

'75 అత్యవసర పరిస్థితికి ప్రతిరూపంలో ఆర్డినెన్సు: ప్రతిపక్షాల ఖండన

న్యూఢిల్లీ, జులై 27 : సమ్మెలను నిషేధిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సు, అత్యంత క్రూరమయిన కానమని జనతా పార్టీ అధ్యక్షులు శ్రీచంద్రశేఖర్ ఈనాడు విమర్శించారు.

ఆర్డినెన్స్ 1975 సంవత్సరపు అత్యవసర పరిస్థితిని గుర్తుకు తెస్తున్నదని అన్నారు.

డా మురళీమనోహర్ జోషి

ఈ ఆర్డినెన్సు "పౌరుల ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్షమైన దాడి" అని భారతీయ జనతాపార్టీ నాయకుడు డాక్టర్ మురళీమనోహర్ జోషి పేర్కొన్నారు.

సమ్మెలను ఎప్పుడు నిర్వహిస్తే అప్పుడు, వాటి విషయమై ప్రభుత్వం వ్యవహరించవచ్చును. అని చెప్పి వ్యతిరేకం అయితే సమ్మెదార్లపై చర్యలకు దిగవచ్చును అంటే గాని ఏ సర్వీసును అయినా సరే అత్యవసర సర్వీసుగా ప్రకటించే హక్కును హస్తగతం చేసుకుంటూ ఆ విధంగా సమ్మె హక్కును నిరాకరించటం అనేది అర్థిక వ్యవహారాల నిర్వహణలో ప్రభుత్వం లవ అసమర్థతను, వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనటానికి అనుసరించిన పద్ధతి మాత్రమే అవుతుంది అని శ్రీ జోషి విమర్శించారు.

సి. ఐ. టి యు.

"ఇది అత్యవసర పరిస్థితినాటి నిబంధనాలకు తిరిగి ప్రాణం పోయటమే తప్ప వేరు కాదు" అని సమ్మె వ్యతిరేక ఆర్డినెన్సును సి ఐ టి.యు విమర్శించింది.

ఇది కార్మిక సంఘాలకు ఆశ్చర్యం కల్గించలేదని ప్రభుత్వం ఇందుకు తయారు అవుతూనే ఉన్నదని. సి ఐ. టి యు. ప్రధాన కార్యదర్శి శ్రీ బి టి రణదివే విమర్శించారు. లోకోమోటివ్ సిబ్బంది వ్యవహారంలోనూ, బెంగుళూరులోని ప్రభుత్వాంగం ఉద్యోగుల సమ్మెలోనూ, ఎల్.ఐ.సి. ఉద్యోగుల కోర్కెల విషయంలోనూ ప్రభుత్వం అవలంబించిన వైఖరి, ప్రభుత్వ యీ చర్యకు సిద్ధపడుతున్నదని సూచించాయని అన్నారు.

'కార్మిక సంఘాలన్నీ ఈ చర్యను ప్రతిఘటించి తీరగలవు' అని శ్రీ రణదివే పేర్కొన్నారు.

సంబూ దిపాడ్

"సమ్మెలు నిషేధిస్తూ కేంద్రం ఆర్డినెన్సు, యూపీ కార్మిక వర్గంపై దాడి. ఇది క్రమేణా ప్రజాస్వామిక ఉద్యమానికే వ్యతిరేకంగా అమలు చేయబడుతుంది" అని సి. పి. ఐ. [ఎం.] ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాడ్ పేర్కొన్నారు.

ఆర్డినెన్సును ప్రతిఘటించి దానిని ఉపసంహరించుకోవటమే ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయుటకు, ప్రజాస్వామిక పార్టీలన్నీ ఏకీకరణలనయిన విజ్ఞప్తి చేశారు.

బంగారు లక్ష్మణ్

భారతప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సు చిన్నతరహా అత్యవసర పరిస్థితిని ప్రకటించటమే గాని వేరే ఏమీ కాదు అని బి. జె. పి. జాతీయ కార్యవర్గం సభ్యుడు శ్రీ బంగారు లక్ష్మణ్ పేర్కొన్నారు.

అధికారపక్షం ఒకవిధంగా,తమ మామూలు స్థితిలో దేశ పాలన నిర్వహించజాలనే విషయం అంగీకరించినట్లయింది అని ఆయన అన్నారు.

ప్రస్తుత శాసనాల క్రిందనే ప్రభుత్వం సమ్మెల గురించి, అక్రమ చర్యల గురించి, వ్యవహరించే వీలు ఉండనే ఉంది. 1975లో ప్రజా వ్యతిరేక, ప్రాపంచిక వర్గ వ్యతిరేక చర్యలు 77 ఎన్నికలలో తన ఘోరాతి ఘోరపరాజయానికి దారితీసిన సంగతి శ్రీమతి గాంధి మరువరాదు అని ఆయన అన్నారు.

మనోహర్ కొత్వాల్

ఆర్డినెన్సులో కొత్త ఏం లేదు. అని రవాణా డాక్ కార్మికుల సంఘం నాయకులు శ్రీ మనోహర్ కొత్వాల్ బొంబాయిలో విమర్శించారు. పారిశ్రామిక వివాదాల చట్టం

| మిగతా 9 వ పేజీలో |

నాటక అకాడమీ బృహత్ కార్యక్రమం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, జూలై 27 : తెలుగు నాటక రంగంలో జానపద సంప్రదాయ పునరుద్ధరణకు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఒక బృహత్ కార్యక్రమాన్ని రూపొందించినదని, అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి జమున పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

వచ్చే జనవరిలో హైదరాబాద్‌లో అఖిల భారత జానపద నాటకోత్సవాలను అకాడమీ నిర్వహించనున్నట్లు శ్రీమతి జమున వెల్లడించారు. తోలుబొమ్మలాటను ప్రదర్శించే వారికి తిరుపతి, కోడాడ, రాజమండ్రిలలో శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు అమె తెలిపారు

గ్రామ ప్రాంతాలకు నాటక బృందాలను పంపే ఆలోచన అకాడమీకి కలదనిఆమె చెప్పారు. రచయితలు దర్శకులు, నటులకు తోడ్పడే రచనధనవదకాన్ని అకాడమీ ప్రారంభించిందని ఆమె చెప్పారు.

విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు, కడప, వరంగల్, నిజామాబాద్, హైదరాబాద్‌లలో ఏడు నాటక సభలను ఈ ఏడాది నిర్వహించడం జరుగుతుంది. అరు కొత్త నాటకాలు, అరు పాత నాటకాలను అకాడమీ ఎంపికచేసి ప్రతి నెలా ఈ నాటక సభలచే ప్రదర్శింపచేస్తుంది. ఈ పథకానికి ఈ ఏడాది ఎక్కువ రూపాయలు ఖర్చు అవుతాయి. కర్నూలు, విజయవాడ, హైదరాబాదులలో మూడు నాటకోత్సవాలను నిర్వహించాలని కూడా అకాడమీ తలపెట్టింది

న్యాయమూర్తుల బదిలీలపై ఆగస్టు 4న విచారణ

న్యూఢిల్లీ, జులై 27 : అదనపు హైకోర్టు న్యాయమూర్తుల పదవీకాలాన్ని కొద్దికాలంపాటు పొడిగించడాన్ని సవాలు చేస్తూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలను సవాలు చేస్తూ దాఖలయిన రిట్ దరఖాస్తుల విచారణ సుప్రీంకోర్టులో ఆగస్టు నాలుగవ తేదీన ప్రారంభమవుతుంది.

అయిదుగురు న్యాయమూర్తులు గల ధర్మాసనంవారు ఈ రిట్ దరఖాస్తులను విచారిస్తారు.

ఈ రెండు వ్యవహారాలు ప్రధాన న్యాయమూర్తి కోర్టులో ప్రస్తావనకు వచ్చాయి. ఆగస్టు నాలుగవ తేదీన మామూలుగా విచారణకు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రచూడ్ ఉత్తరువు చేశారు.

ప్రతి కేసుకు కోర్టువారు వారంలోపల వ్యవధి ఇచ్చారు. ఈ కాలంలోవారు తమ వాదాలను వినిపించడం పూర్తి చేయవలసి ఉంటుంది.

ఇతర రాష్ట్రాలలో శాశ్వత న్యాయమూర్తులుగా నియమించడానికి అదనపు న్యాయమూర్తుల అనుమతి తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రులకు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శివశంకర్ పంపిన లేఖపై రిట్ దరఖాస్తులనుకాదా పైవాటితో పాటే విచారిస్తారు.

ఏలూరులో రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలను ఆర్థికమంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి ప్రారంభించారు.

రాష్ట్ర ప్రథమ క్రీడోత్సవాలు ప్రారంభం

సాంకేతిక విద్యా సంస్థలలో క్రీడాకారులకు సీట్లు కేటాయింపు: మంత్రి ప్రకటన

[స్వకీయ విలేఖరి]

ఏలూరు, జులై 27 : రాష్ట్ర ప్రథమ క్రీడోత్సవాలకు క్రీడలు, అర్థిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి నేటి ఉదయం ఇక్కడ స్టేడియం గ్రౌండ్సులో ప్రారంభోత్సవం చేశారు ఒక ప్రకటన వర్షం పడుతుండగా మరొక ప్రక్క లేత ఎండతో కూడిన వాతావరణంలో ఈ ఉత్సవాలకు ప్రారంభ సూచకంగా శ్రీ రెడ్డి శాంతి కపోతాన్ని వదిలారు.

ఈ సందర్భంగా శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ, ప్రతిభావంతులయిన క్రీడాకారులకు ఇంజనీరింగ్ వంటి సాంకేతిక వృత్తి విద్యాకాలాలలో ఒక శాతం సీట్లు కేటాయింపు జరగగలదన్నారు క్రీడల అభివృద్ధి నిమిత్తం ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో మరో 50 లక్షల రూపాయలు కేటాయించబడినవన్నారు.

ఆదిలాబాదు నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఉన్న 23 జిల్లాలకు చెందిన సుమారు 2,500 మంది యువతీ యువకులు వారి వారి జిల్లాలకు చెందిన ప్రత్యేక మంచుపై రంగు రంగుల దుస్తులు ధరించి మార్చ్‌ఫాస్టులో పాల్గొన్నారు మంగళగిరి ప్రత్యేక పోలీసు బ్యాండు దళం, ఏలూరు రిజర్వ్‌బ్యాండు దళం వేడ్యవాయిద్యసంగీతం వినిపిస్తుండగా, అంతర్జాతీయ క్రీడాకారుడు ఏలూరు వాస్తవ్యుడయిన శ్రీ నాగిభూషణం కాగడాతో క్రీడా జ్యోతిని వెలిగించడంతో ఈ ఉత్సవాలు ఆరంభమయ్యాయి.

తొలుత జిల్లా కలెక్టరు శ్రీ బి దాసు స్వాగతం పలికారు రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఇంద్రసేనారెడ్డి ప్రసంగిస్తూ, ఈ ఉత్సవాల సందర్భంగా మారు అంతాంతో వ్యక్తిగత ప్రతిభ కనబరచిన వారికి జ్ఞాపకార్థం 100 రూపాయల నగదు బహుమతి ఇవ్వడానికి మొత్తం 10 వేల రూపాయలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. అంతేకాక క్రీడాశిక్షకులకు కొత్త స్కేళ్లు ఆదాలుపరుస్తామన్నారు.

రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులపై డైరెక్టర్ శ్రీ రామకృష్ణయ్య, బహుమతుల వివరాలు తెలుపుతూ స్త్రీపురుషుల వేరువేరు నాంపియన్‌షిప్ సాధించిన జిల్లాలకు 15 వేల రూపాయల నిలువగల రాజారావు స్మారక రోలింగ్‌షీల్డు ట్రాఫీ ఇవ్వబడుతుందని పురుషులలో చాంపియన్‌షిప్ సాధించిన జిల్లాకు 10 వేల రూపాయలు నిలువగల గవర్నరు షీల్డు ట్రాఫీ, స్త్రీలుదాంపియన్‌షిప్ సాధించిన జిల్లాకు 10 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి ట్రాఫీ ఇవ్వబడుతుందన్నారు.

ప్రముఖ క్రీడాకారుడు, రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. విఎల్. ఎస్. బాలసుబ్బారావు ప్రసంగిస్తూ ఉత్తమ క్రీడాకారులకు యిచ్చే అర్జున అవార్డులోపాటు క్రీడా శిక్షకులకు కూడా ద్రోణ అవార్డు ఏర్పాటు చేయవలసిందిగా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏలూరులో నిర్మించబడుతున్న స్టేడియంకు రాష్ట్ర క్రీడాసంస్థలకు ఇచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి విద్యా మంత్రి శ్రీ కె. రాజారెడ్డికి అందజేశారు.

భారతీయులపట్ల జాతి విద్వేషం: కెనడాలో దాడులు

ఒటావా, జులై 27 : వాంకువర్ శివార్లలోని బర్నబీ, న్యూవెస్ట్ మిన్‌స్టర్‌లోని ముగ్గురు భారతీయుల ఇండ్లు జాతి విద్వేష పూరితములైన వర్గాల దాడులకు ఇటీవల గురి అయినవి.

దుండగులు ఆ ఇండ్లకు కిటికీలగుండా లుపాకులు (షాట్‌గన్స్)తో, బాల్బులు జరిపారు. ఒక వ్యక్తికి స్వల్పంగా గాయపడ్డాడు. ఎగిరపడిన గాజు ముక్కలవల్ల ఆ గాయం అయింది. ఆ ఇండ్లలో ఉంటున్న మిగిలిన వారు ఎవరికీ, ఎట్టి హాని కలగలేదు.

ఈ దాడులు రావాలని ముందుగా ఎన్నుగడపిన ప్రయత్నించి జరపబడినవనీ, ఎందుకంటే ఒక్కమెలు వ్యాపార్థంలో వున్న 4 వేరు ఇండ్లలో ఆ మూడిటిపై దాడి ఎంచుకోబడినవని పోలీసులు అనుమానిస్తున్నారు. జాతి విద్వేషతత్వాన్ని ప్రదర్శించేందుకు ఏర్పాటైన బ్రిటిష్ కొలంబియా సంస్థ లక్ష్యాన్ని శ్రీ చరన్‌గిల్ పేర్కొన్నారు.

ఆ రెండు పట్టణాల పోలీసులతోనూ, పౌరులతోనూ, ప్రధానాధికారులతోనూ, భారతీయ సమాజంవారు సహకారం నిరంతరం గుండెలను పట్టుకొని శిక్షించాలని కోరారని కూడా శ్రీ గిల్ చెప్పారు.

ఇటీవలి నెలలలో భారతీయుల గృహాలపై దాడులు అదే పనిగా సాగుతున్నాయి.

జాతి సంకుచితత్వ దోరణిగలవారు జరిపే యీ దాడులను అంతం చేసేందుకు ఏదో చర్య తీసుకోబడని పక్షంలో, యీ సంఘటనలలో నిర్వారించుటకు తాను ఏనో చర్యలు, న్యాయచట్ట నిస్సహాయ అధికారాలు కూడా అవసరం అయితే తమ హస్తగతం చేసుకొని జరుపవలసి వుంటుంది అని భారతీయ సమాజం సభ్యులు, హెచ్చరి లోపాటు విజ్ఞప్తి చేస్తూ వచ్చారు.

స్థానిక పోలీస్ దళం దిర్యాలు జారీ చేసిన సమాజం సభ్యులకి సంతృప్తికరంగా లేదని తెలుపుతూ, రాయల్ కెనెడియన్ అశ్వక పోలీస్ దళం" యీ కొత్తగా జరిగిన దాడులపై దర్యాప్తు చేయగలదని తాను సమాచారం ప్రకటన తెలియచేసింది.

ఇండ్లపై దాడులు మాత్రమేగాక, భారతీయులకు చెందిన వ్యాపారాలపై పెట్రోలు బాంబులు వేసి అగ్నిప్రమాదం ఆ ఇండ్లలోనూ ఆ ఇండ్లకు ప్రక్కన ఉన్న దుకాణాలు కూడా అగ్నికి ఆహుతి అయింది.

సిడ్నీ, జులై 27 : దేశంలో జరుగుతున్న దక్షిణ ఆఫ్రికా వ్యతిరేక ఆందోళనలు ఉధృతం చేసే కొత్త పద్ధతులు క్రమేణా యుద్ధ స్థితియా అనేంత్ర పర్యవసిస్తుంది.

EDUCATIONAL

B. A., B. Com.

(1) 10 పరీక్షలు పాసైనవారు అర్హులు. (2) ఇంటర్ పాసైనవారు 2 సం. లలో. (3) ఇంటర్ పాసై 3 సం.ల వ్యవధి గలవారికి స్పెషల్. (4) 20 సం. లు దాటినవారు ఎంట్రెన్స్‌లో. (5) 25 సం.లు దాటినవారు ఎంట్రెన్స్ లేకనే. విడివిడిగా వివరములకు రు. 5 ఎం. ఓ.

The School of Correspondence Courses,
Anantapur - 514 004.

ఏజెంట్లు కావలెను

ఈ కింద పూర్తిగల సంప్రదాయక దివ్య పత్రిక, పవిత్ర నారాయణ పత్రిక వారి ఇంటి పార్శ్వతపై నెలకియించుటకు న్యూస్ పేపర్లు కావలెను

ఊరు	జిల్లా
పుత్తూరు	చిత్తూరు
కుప్పం —	..
రేణిగుంట —	..
కొడాలి	కృష్ణా
విదుపోలు	..
పట్టపన్నాడు —	..

సర్క్యులేషన్ మేనేజరు,
"ఆంధ్రపత్రిక"

జంగారెడ్డిగూడెం గ్రామపంచాయతి
[పశ్చిమ గోదావరి జిల్లా]
Roc. No 312/81 B. dt 24-7-81

టెండరు నోటీసు

జంగారెడ్డిగూడెం గ్రామ పంచాయితీకి పలయ్యు ఈ దిగువ షెడ్యూలులో ఉదహరించిన వాటికి సీలుచేసిన టెండర్లు 14—8—81 తేదీన సాయంత్రం 4.00 లకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని వారి అధికారం పొందిన వారిచే గాని తీసుకోబడి అదే రోజు టెండరుదారుల సమక్షమున గం. 4.30 లకు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనికాలములో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు	ధరావతు
1. క్రేన్ [ఖనుప పైరు 25 మీటర్లుతో మరియు అందుకు వలయు దూలములతో	రు. 50
2. టేకు ఆఫీసు ఫ్రేమ్ కుర్చీలు	రు. 50
3. వాటర్ పమ్పులు నిమిత్తం జి.ఐ. పైపులు వగైరా	రు 1500

కార్యనిర్వహణాధికారి,
జంగారెడ్డిగూడెం.

EDUCATIONAL

A. M. I. E.
Full Day Time College.
S.S.C./Inter passఅయినవారుఅర్హులు. హాస్టలువసతిగలదు. ప్రాస్పెక్టస్ రూ.5.-
కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్
2/9 బ్రాడిపేట, గుంటూరు-2

EDUCATIONAL

ఇండియన్ ఐ.టి.ఐ., కొరిటిపాడు రోడ్డు, గుంటూరు -7, ఫోన్: 25770

బ్రాంచి : హెడ్ పోస్టాఫీసువెనుక, చిలకలూరిపేట -522616, (డిప్లొమాలో సివిల్, డిప్లొమాలో మెకానికల్, ఫిట్టర్, వెల్డర్ ట్రేడ్‌లో అడ్మిషన్లకు ప్రాస్పెక్టస్ మరియు ఫారములఖరీదు రు 5లు ఎం ఓ. చేయండి.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లాలో షెడ్యూల్డు కులముల అర్థికాభివృద్ధికోసము వివిధ ప్రాంతములలో పథకాలు చేయుటకుగాను 2½ సం.లు 3 సం.లు వయసు గల [అడ్డమాఖ] కొబ్బరి మొక్కలు సుమారు 20,000 వరకు సంపూర్ణ చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి గుంటూరు జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘము యొక్క కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయమునకు సీలువేయబడిన టెండరులు తేది 10 8 81 సాయంత్రం 3 గంటలలోపు అందవలెను. టెండరు ఫారములు ఆఫీసు పనివేయు వేళల 7.8.81 తేదీలోపల రు. 10 లు చెల్లించి గానిలేక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘం, గుంటూరు పేర బ్యాంకు డ్రాఫ్టు గాని చెల్లించి పొంద వచ్చును. టెండరుదారు రు.2000 ల ధరావతు చెల్లించవలెను. అమోదించిన టెండరుదారు రు. 5,000 అదనపు ధరావతు చెల్లించవలెను. టెండరు అంగీకరించబడనిచో ధరావతు వాపసు ఇవ్వబడును. సీల్డు టెండర్లు టెండరుదారుల సమక్షములోది 10 8 81 సాయంత్రం 4 గం. లకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చేత గానివారి అనుమతిపొందిన అధికారి చేత గాని తెరువబడును. టెండరు అంగీకరించుటకు, గాని ఏ కారణము చూపకుండా రద్దుచేయుటకు గాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి సర్వ హక్కులు కలవు.

(సం) కె. జి. సారథి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గుంటూరుజిల్లా షెడ్యూల్డు కులముల సేవాసహకార సంఘం, నగరంపాలెం, గుంటూరు
గుంటూరు, తేది 25 7 81.

టెలిఫోన్ నెం. 1085 తంతి. మూవర్ వెల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
చిట్ టెండరు నోటీసు నెం. 11/81-82 తేది 17-7-81

సీలు వేసిన టెండర్లు లెస్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై, రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు సూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద ఉదహరించిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరుఅయిన కాంట్రాక్టర్లు నుండి తేది 26—8—81 మధ్యాహ్నము 3 గంటల వరకు నెల్లూరులో వారి కార్యాలయము నందు తీసికొనబడును. టెండర్లు అదేరోజున మధ్యాహ్నము 3.30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే కాని, వారిఅధికారము పొందినవారిచే గానితెరువబడును. అలసత్యముగాచేసిన టెండర్లు పరిగణింపబడవు.

ప.నెం.	పని యొక్క పేరు	ప్రథమ ధరావతు సొమ్ము చలానా టెండరులో	చలానా అగ్రిమెంటు సమయమున	పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర	టెండరు షెడ్యూలు అమ్మకపు సమయములోనే ఖరీదు	పని పూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హతకలిగిన కంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8
1.	టంగుటూరు— పాదిరి రోడ్డు కి. మీ. 0.00 నుండి 12.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	రు. 12600	రు. 8400	ఒంగోలు	రు. 156.75	18 మాసములు	1 మరియు 2 మాత్రం
2.	టంగుటూరు— పాదిరి రోడ్డు కి. మీ 12.00 నుండి 16.00 మరియు 16.00 నుండి 24.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	10500	7000	ఒంగోలు	156 75	డిటో	డిటో

1. టెండరు షెడ్యూలు కోరువారు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు, రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు వారికి తేది:17—8—81 సాయంత్రము 5 గంటలకులోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులలో షెడ్యూలు ఖరీదు 6

మహిళాలోకం

1. వరకట్నం 'స్వార్థం' ఉన్నంత కాలం "వరకట్న నిషేధం" మాట నట్టి నీటి మూట.
2. వర్ణాంతర వివాహాలు ఆదరించేవెడ్డవాళ్లు ఉండాలేగాని యువతీ యువకులు సిద్ధమే.
3. ప్రేమ వివాహాలు వివాహానికి ముందు శారీరక సంబంధం లేని ప్రేమజంట వివాహమైన తర్వాత ఆ జంట మూడు పూవు ౨ ఆరుకాయలుగా విలసిల్లుతుంది.
4 నేటి సినిమాలు: రిక్షావాళ్ళే వాడినుంచి ప్రొఫెసరు వరకు ఇంగ్లీషు సినిమాలు దిట్టంగా చూస్తున్నారంటే మన సినిమాలే కారణం
5. నా అభిమాన నటి కళ్ళతో తన నటనను ప్రదర్శించి, త్వరలోనే తారాపథాన్నిఅందుకోగలవన్న దీనమాల చక్కని నటి మాధవి
6 నా అభిమాననటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు
7. దేవుడు మానవసేవే మాధవసేవ.
8. మన నవలలు: వాస్తవికతను ప్రదర్శించే నవలలు తక్కువ.
9. నా అభిమాన రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచన
10. నా అభిమాన రచయిత. కొమ్మూరి వేణుగోపాలరావు.
11. నేటి రాజకీయాలు: ఎందుకు పోటీస్తున్నామో, ఎందుకు నిలబడుతున్నామో— ఇరు పార్టీల వారికి తెలియదు.
12. నా అభిమాన రాజకీయ నాయకురాలు: శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి.
13. నా అభిమాన రాజకీయ నాయకుడు: వాజపేయి.
14. నేటి వెలలు: మన ఉపగ్రహాలు వెళ్ళిన వెంటనే క్రింద పడుతున్నాయి.కాని ఈఉపగ్రహాలు (వెలలు) మాత్రం ఇంకా ఇంకా పైకి పోతున్నాయి.
15. నేటి విద్య: కొత్తగా ప్రయోగాల విషయమేమో గాని చేసిన ప్రయోగాలను మాత్రం ఒకసారి పునః పరిశీలిస్తే దాదాపుగా హండ్రెడ్ పర్సెంట్ విద్యారంగం బాగు పడినట్టే! కుమారి కొమ్మూరి పద్మలత, విజయవాడ.

1. వరకట్నం : అధిక ధరలలో అత్యధిక ధర. ఈ సమస్యను పరిష్కారమార్గమెప్పుడో.
2. వర్ణాంతరవివాహాలు: కుటుంబ చీలికకు పునాది రాళ్ళు.
3 ప్రేమ వివాహాలు : సినిమా కథలకే.
4 నేటి సినిమాలు : నిజానికి దూరంగానున్నవి,అబద్ధానికి దగ్గరగాను ఉంటున్నాయి.
5 నా అభిమాన నటి : లక్ష్మి (ధన) ఏడ్చే వాళ్లను నవ్విస్తుంది. నవ్వే వాళ్లను ఏడ్చిస్తుంది.
6 నా అభిమాన నటుడు : జగన్నాథుడు.
7. దేవుడు: డబ్బులోనేవున్నాడు.
8 మన నవలలు: చెట్టు మీద కాయను, సముద్రంలో ఉప్పును కలిపేస్తాయి.
9 నా అభిమాన రచయిత్రి : మొల్ల (రామాయణం)
1 . నా అభిమాన రచయిత : బ్రహ్మం గారు.
11 నేటి రాజకీయాలు : అన్నదమ్ములకు, తండ్రి కొడుకులకు మధ్య పోటీ పెడుతున్నాయి.
12 నా అభిమానరాజకీయ నాయకురాలు : పల్నాటి నాగమ్మ.
13. నా అభిమాన రాజకీయనాయకుడు : వీటికి మాటికి పార్టీ ఫిరాయించే వాడు.
14. నేటి వెలలు: ఉపగ్రహాలనే ఉల్కాపాతాలుగాస్తున్నాయి.
15. నేటి విద్య: అంతులేని నిరుద్యోగాన్ని పెంచటం.
పి. విజయలక్ష్మి, నౌడూరు బంకర్స్.

సినిమారంగం

దర్శక నిర్మాత శ్రీ కె.ఎస్. ప్రకాశరావు

"అవవాడు, పతి" వగైరా చిత్రాల్లో హీరోగా, "ద్రోహి"లాంటి ఆభ్యుదయకర చిత్ర నిర్మాతగా స్టూడియో అధినేతగా, "ప్రేమ్‌నగర్" వంటి హిట్ చిత్రాల దర్శకుడుగా కోవెలమూడి సూర్యప్రకాశరావుగారి గురించి చెప్పడం సూర్యునికి దివిటీ పట్టినట్టుంటుంది. పసిపాపలా నవ్వుతూ అందరితో ఎంతో చనువుగా ఉంటారు. మాటలెంత కరెక్టో— పేజరంత కరెక్టు. ఈ శీర్షిక విషయమై నేనాయనని కలుసు

కున్నప్పుడు "శివాజీగణేశ్ పిక్చర్ షూటింగుకు బయలుదేరుతున్నా, షూటింగ్ ముగిసిన మూడు గంటలకు కలుసుకుందాం అన్నారు. ఆసమయానికి ఆయన అలసటలో ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటారేమో!అందుకు అంతరాయం కలిగించడం అని నేననుకుంటూండగా ఆయన క్రమతీసుకుని నరసరి మాఇంటికే కారుడ్రయివ్ చేసుకుని వచ్చేశారు. నివ్వెరపోయాను... కారులోనే సాగింది మా సంభాషణ. ఆయన ధరించే తెల్లని వస్త్రాలలాగే ఆయన మాటలూ ఎంతో స్వచ్ఛంగా ఉంటాయనడంకన్నా—ఆయన మాటలను యథాతథంగా ఇక్కడ పొందు పరచడం భావ్యమని పిస్తోంది . .

"వచ్చినప్పుడు ఎట్లావచ్చాము? ఇపుడు ఎట్లా ఉన్నాము?

ఈ ప్రశ్నలకు సమాధానం — సినిమా రంగంలోని అన్ని శాఖల వ్యక్తుల విషయాలోనూ కూడా ఒక్కటే 'వృద్ధిలోకి వచ్చాము' అని.

అయినా, ఎవరితో మాట్లాడినా—ఏదో రోగులతో మాట్లాడుతున్నట్టుంటుంది. తృప్తి లేనట్లు నిరుత్సాహంగా మాట్లాడతారు. తృప్తి లేక పోవటం అనేది ఒకబబ్బు ఆ జబ్బు అన్ని రంగాల్లోనూ, అన్ని వృత్తుల్లోనూ ఉంది. ఆ జబ్బే కారణం కొత్తగా ఈ రంగంలోకి రాదలచినవాళ్లను 'వద్దు బాబో' అని నిరుత్సాహ పరచడానికి.

మేము సినిమాల్లో ప్రవేశించినప్పటి నుంచి ఈ రోజు దాకా కూడా ఈ 'వద్దు బాబో' ఉంటూనే ఉంది. రైలుబండి పోతూనే ఉంది. కాకపోతే ఒక్కోసారి క్రిక్కిరిసి పోతోంది.

బిర్లాలా, టాటాలా ఈ రంగంలోకి రాలేదు. ఎలా వచ్చినా— వచ్చి కొందరు బిర్లాలా,టాటాలా అయ్యారు. ఏ.వి.సుబ్బారావు ఎవరూ ఈ రంగంలోకి రాలేదు. ఎలా వచ్చినా. . . వచ్చి కొందరు డాక్టరేట్లు పొందారు అనడానికి నిజం చెప్పదలచుకుంటే అందరూ తృప్తిగానే ఉన్నారు.

ఇక నా విషయం. . అదీ అంతే!

ఎక్కడ పుట్టాలో.. ఎక్కడైతే నేమి? ఎప్పుడు పుట్టాలో. . ఎప్పుడైతేనేమి? ఇవి ఎవరిక్కావాలి?

ఎందుకు పుట్టాలో అడగలేదు. . పిలిచి మేము చెప్పనూ లేదు

ఎలా వచ్చావు వచ్చి ఏమయ్యావు?— అంటే చెప్పాలి కదా ?

సినిమాలకు రాక ముందు— అంటే మరీ ముందు, హైస్కూల్లో చదువుకుంటున్న రోజుల్లో . . . చిన్న చిన్న కథలు రాసి, పత్రికలకు పంపడం, వాళ్ళు రెండు రూపాయిలో, మూడురూపాయిలో చొప్పునో ఇస్తుంటే, నెలకు అయిదు, ఆరు ఏడు అట్లా వస్తూండేది చాలు. . రచన ఆ రోజుల్లో నా సరదాల్లో ఒకటి. అయితే ఒక్కటే నా పేరుతో రాయలా! ఆ రోజుల్లో 'మాలపిల్ల' విడుదలయిన పెద్ద దుమారం లేపింది. ఏదోపేరుతో, 'కూల పిల్లను' గురించి రాస్తే, ఇది రాసిం దెవరు — అని వేటాడి పట్టుకున్నాడు నన్ను కీ. శే. గూడవల్లి రామబ్రహ్మం. తీరా చూస్తే దగ్గర బంధువులం కూడా మేము..అంటూ వచ్చి వనూ— హైస్కూలు దాటిన చదువు తేలేదిక్కడికి. డబ్బూతేలేదు.

సినిమాల్లోకి వచ్చి పలభయిదు ఏళ్ళు దాటింది. . ఇప్పుడు నా వయస్సు అరవై ఎనిమిది. చాలుగా

వచ్చి ఏమయ్యానో అందరికీ తెలిసిన విషయమే. . ఈ రంగంలోకి వచ్చి ఎంతో ఖ్యాతిగాంచిన ,రాకపోతే ఏమై ఉండేవాడిని? ఊహించలేను. . ."

— జి. వి. జి.

ప్రయివేటు వర్తకులు దిగుమతిచేసుకొనే శాకనూనెలపై సుంకం పెంపు

న్యూఢిల్లీ, జూలై 27 : ప్రైవేటు వ్యాపారానికి చెందిన శాకతైలాలు, అనుబంధ ఉత్పత్తుల మూల్యంపై 150శాతం సుంకం పెంచినట్లు భారత ప్రభుత్వం ఈ రాత్రి నోటిఫికేషన్ జారీచేసింది.

బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని పెంచు చేసేందుకుగాను 1975 కస్టమ్స్ టారిఫ్ చట్టం మొదటి షెడ్యూలును సవరిస్తూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. దానితోపాటుగా సుంకం రేటును 150 శాతంకు పెంచుతూ నోటిఫికేషన్ కూడా జారీ చేయబడింది.

ఇవ్వరాత్రి ఇక్కడ సమావేశమైన కేంద్ర మంత్రివర్గం కొన్నిఆర్డినెన్స్‌లను ఆమోదించినట్లు తెలిసింది.

ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడానికి మంత్రివర్గం పెక్కు నూతన మరియు చర్యలను పరిశీలించినట్లు తెలిసింది. కార్మికులకు సంబంధించిన ఒక ఆర్డినెన్స్‌పై కూడా పరిశీలన జరిగింది.

ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

వనస్పతి ఉత్పత్తిదార్లకు సరఫరాచేసేందుకు,పౌరసరఫరా వ్యవస్థద్వారా ప్రజలకు పంపిణీ చేసేందుకు స్టేట్ ట్రేడింగ్‌కార్పొరేషన్ తగినంత ప్రమాణంలో శాకతైలాలు దిగుమతి చేయబడుతున్నాయి. అయితే ఇటీవలి కాలంలో ప్రైవేటు దిగుమతిదారులు శాకతైలాలను, తదనుబంధ ఉత్పత్తులను దిగుమతిచేసి, దిగుమతిలోను అమ్మకాల్లోను విపరీతమైన లాభాలు ఆర్జిస్తున్నట్లు వార్తలు వచ్చాయని ఆ ప్రకటనలో వివరించ బడింది.

అంతర్జాతీయ నష్టంలో ప్రకారం దిగుమతి అవుతున్న నిర్ణీత శాకతైలాల విషయంలో ప్రస్తుతమున్న కన్‌సెషనల్ రేట్లు కొనసాగుతాయని చెప్పబడింది.

ఈ కొనసాగింపువల్ల సోయా చిక్కుడు నూనె, రేపిడ్ అయిల్‌లపై 45 శాతం సుంకం మాత్రమే పడుతుంది. పుక్షి సంబంధమైన కొవ్వు నూనెలపై 15 శాతం సుంకం కొనసాగుతుంది.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా దిగుమతి అయే శాకతైలాలపై 5 శాతం సుంకం మాత్రమే ఉంటుంది.

దేశంలో శాకతైలాల నిల్వలు భారీగా ఉన్నాయి. అందు దిగుమతి నూనెలు, దేశీయ ఉత్పత్తులు కూడా ఉన్నాయి. అందువల్ల ప్రైవేటు దిగుమతి శాకతైలాలపై సుంకం పెంచింపువల్ల దేశంలో నూనె కొరత ఏర్పడదుగాని, ధరలు పెరగడంగాని ఉండదని చెప్పబడుతోంది.

ప్రయివేటు వర్తకులు దిగుమతి చేసుకునే శాకతైలాలపై కస్టమ్స్‌సుంకం పెంచడం వారం రోజులలో ఇది రెండవ సారి. నేటి పెంపుదల వల్ల దేశంలో శాకనూనెల అభ్యతకు ఎలాంటి ఇబ్బందీవుండదనీ, ధరలు పెరగబోవని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దేశంలో శాకనూనెల నిల్వలు సమృద్ధిగా వున్నాయని కూడా ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రయివేటు వర్తకులు దిగుమతిచేసుకొనే శాక నూనెలపై సుంకాన్ని జులై 18 న 12.4 శాతం నుంచి 42.5 శాతానికి పెంచారు. కొబ్బరి నూనె పై కస్టమ్స్ సుంకాన్ని 60 నుంచి 80 శాతానికి విలువను బట్టి పెంచారు.

అంతర్జాతీయధరలకన్న దేశీయ ధరలు ఎక్కువగా వుండడం వల్ల వర్తకులు శాక నూనెలను దిగుమతి చేసుకొంటున్నట్లు తెలుస్తున్నది. ప్రజలకు పంపిణీ చేయడం కోసం ప్రభుత్వ వాణిజ్య సంస్థ తగినంత పరిమాణంలో శాక నూనెలను దిగుమతి చేసుకొన్నది.

పార్ట్ టైం విలేఖరులకు వరం

పత్రికల్లో పార్ట్‌టైమ్ విలేఖర్లు తొలగింపును నిరోధిస్తూ రాష్ట్రపతి నిన్న రాత్రి ఆర్డినెన్స్ జారీ చేశారు.

పార్ట్‌టైమ్ విలేఖర్లను కూడా పాత్రికేయులుగానే పరిగణిస్తూ పర్కింగ్ జర్నలిస్టు నిర్వచనాన్ని వివరిస్తూ, 1980 ఆగస్టు 13 నుండి అమలులోకి వచ్చే రీతిలో వర్కింగ్ జర్నలిస్టుల, ఇతర పత్రికాఉద్యోగుల చట్టం ఈ ఆర్డినెన్స్ ద్వారా సవరించబడింది.

పాలేకర్ ఎవార్డు ప్రకారం జీతభత్యాలు చెల్లించుటకు వస్తుందనే కారణాన ఏ పత్రికా యాజమాన్యము ఉద్యోగులను తొలగించరాదని ఆర్డినెన్స్‌లో స్పష్టం చేయబడింది.

కంగారెత్తిపోతున్న డయానా

లండన్, జూలై 27 : "నా కిష్టుడు కంగారెత్తిపోతోంది"అని చార్లెస్ రాకుమారునివదరున్న కుమారి డయానా తన పెండ్లి హంగామా గురించి మీడియా లోకంలో అన్నట్లు తెలియ వచ్చింది.

ఒక గ్రక్కి పెండ్లి హంగామా తీవ్ర స్థాయిందుకుంటూంటే మొన్న సాయంత్రం డయానా కన్నీళ్ళ పర్యంతంగా పోలో ఆటచూడ తిరిగిపోయింది.ఆటలో ఛార్లెస్ తమ్ముళ్లూ కూడా పాల్గొంటున్నారు.

ప్రజల అభిప్రాయ, పత్రికల ఆసక్తి రాజవారు పత్రికలినలమ రట్టుకొట్ట చేసిపోతోంది. క్షణ మాత్రం అయి ఉక్కిరిబిక్కిరయిన పోయిన ఇప్పుడు బాగానే ఉంది అని బకింగ్‌హాం పాలెస్ ప్రతినిధి ఒకరన్నారు.

ఈ పెండ్లి వాడవుడి ప్రజానీకాన్నిప్పుడే ఆర్థనుపుతోంది. నిన్న అంత కంతకు కంగారు పెడుతోంది అని ఆమె మిత్రులొకరితోఅన్నట్లు తెలియవస్తోంది.

ఇటు డయానా కంగారు పడిపోతుంటే చార్లెస్ రాకుమారుడు మాత్రం పౌర కార్యకలాపాన్నిటిలోనూ పూర్తిగా పాల్గొంటున్నారు. ఇక బ్రిటిష్ ప్రజలు ఉత్సాహపడిపోతున్నారు. వారం రోజుల పెండ్లి సంరంభానికి సిద్ధంగా ఉన్నారు.

బ్రిటిష్ ప్రజలు వీధుల్లో కొట్టాలు, ఆర్థిక మాంద్య పరిస్థితులకు అతీతంగా నిలిచి ఈ పెండ్లి ద్వారా తమమోతల ఐకమత్యాన్ని పదర్శించుకుంటున్నారని టోరీ ఎం.పి. శ్రీ జార్జిగార్డినర్ అన్నారు.

అయితే పెండ్లి పేరుతో జరుగుతున్న ఆర్భాటానికి దుబారాకు తీవ్రక చెందిన లేబరు ఎం.పి. శ్రీ హోవిల్జిన్ వంటివారు కూడా ఉన్నారు. గతవారం లేబరు ఎం.పి. శ్రీ బాబ్‌క్రయస్ ఈ పెండ్లిని బహిష్కరించాలని కూడా అన్నాడు.

ఈ వివాహం, అనంతరం హనీమూన్ వ్యయభారాలకు 570000 పౌండ్లు ఖర్చు అవుతుందని అంచనా.

పెండ్లికి హాజరయే 15 కామన్వెల్త్ రాజ్యాధినేతల్లో శ్రీ సంజీవరెడ్డి ఒకరు. 2500 మంది అతిథులలో వీరంతా పెండ్లికి చేరుతారు. శ్రీ రెడ్డి ఇక్కడకు ఈవేళ బయలుదేరారు. శ్రీ రాజీవ్‌గాంధీ అప్పుడే ఇక్కడికి చేరారు.

మరో 51 గ్రామాలపై మహాప్రళయ నదీ ఆగ్రహం

లక్నో, జూలై 27: ఉత్తర ప్రదేశ్‌లో వరదల పరిస్థితి మరింతగా విషమించింది. దాదాపు 60 లక్షల మంది ప్రజలువరదలకు గురి అయ్యారు. ఘాగ్రా నది వరదల వల్ల ఆజమ్‌ఘడ్ జిల్లాలోని 51 గ్రామాలు మునిగిపోయాయి. ఘాగ్రా నది వరదనీరు నాలుగు జిల్లాలో వేయి గ్రామాల గుండా ప్రవహిస్తోంది. ఆజమ్‌ఘడ్ జిల్లాలో 26 గృహాలు కొట్టుకొనిపోయాయి. ఆ యిండ్లలోని వారి సంగతి వెంటనే తెలియ లేదు. జిల్లా అధికారులు సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికపై ప్రారంభించారు.

రాష్ట్రంలో యింతవరకు వరదలలో 141 మంది మరణించారు. 46 వేల యిండ్లు కూలి పోయాయి. 1.06 లక్షల హెక్టార్లలో పంట దెబ్బ తిన్నది. 20 వేల మంది ప్రజలను, 5 వేల పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

గుంటూరు సమీపంలో రెండు లారీ ప్రమాదాలు: ఇద్దరి మృతి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, జూలై 27 : గుంటూరు సమీపంలో మొన్న అర్ధరాత్రి సమ్మెట,నిన్న ఉదయంలోపు జరిగిన రెండు లారీ ప్రమాదాలలో ఇద్దరు మృతి చెందినట్లు యిక్కడకు అందిన వార్తలు బట్టి తెలుస్తున్నది. మంగళగిరి రోడ్డులో లారీ—మోటారు సైకిలు ఢీకొనగా ఒకరు మృతి చెందినట్లు, పేరేచర్ల వద్ద లారీ చెట్టుకు ఢీకొనగా ఒకరు మృతి చెందినట్లు వార్తలు అందాయి. దర్యాప్తు జరుగుతున్నది.

శ్రీ చనుమోలుకు మంత్రి పదవి?

విజయవాడ, జూలై 27: శ్రీ చనుమోలు వెంకటరావును మంత్రివర్గంలో స్థానం లభించవచ్చునని నిన్న రాత్రి ఇక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది. గతంలో శ్రీ వెంకటరావు రహదారులు, భవనాల శాఖ మంత్రిగా మంచిపేరు తెచ్చుకొన్నారు.

"అసలైన కాంగ్రెస్ 1969లోనేపోయింది"

మద్రాసు, జూలై 27 : అసలు కాంగ్రెస్ అనేదిలేదు. అది 1969లోనే చచ్చిపోయింది అని జనతా నాయకుడు, కర్నాటక మాజీముఖ్యమంత్రి శ్రీ ఎస్.నిజలింగప్పనిన్నిక్కడలన్నారు.

కాంగ్రెస్[యు] ఎంతోకాలం ఉండదు. అప్పుడే కొందరు కాంగ్రెసు [యు] వాదులు ఏదో ఒక విషమీద కాంగ్రెసు [ఐ]లో చేరుతున్నారు అని ఆయన చెప్పారు.

రాజధానిలో అన్నపూర్ణా ప్రజా క్యాంటీనులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 27: హోటళ్లలో యిచ్చే ఆహారం సరిమాణంలో హెచ్చుగా ఉండడమేకాకుండా పౌష్టికపదార్థాలు కలిగి ఉండాలని ముఖ్య మంత్రి శ్రీ టి. అంజయ్య సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ ఇంట నగరాలలో ప్రారంభించిన అన్నపూర్ణా ప్రజా క్యాంటీనులకు ముఖ్య మంత్రి పోయివారం ప్రారంభోత్సవంచేశారు.

ఈసందర్భంగా మొజంజాహీమార్కెట్ వద్ద జరిగిన సభకు రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

ముఖ్య మంత్రి తమ ప్రసంగంలో హర్యానా రాష్ట్రంలో ప్రతి ఆయిదు మైళ్లకు ఒక మంచి హోటలు ఉంటుందని, అదే విధంగా ఈ రాష్ట్రంలో కూడా ఉంటే బాగుంటుందని అన్నారు.

ప్రజలకు తక్కువ ధరకు భోజన ఫలహారాలు అందజేయాలనే ఉద్దేశ్యంతో ఈ క్యాంటీనుల ప్రారంభిస్తున్నాము తప్ప ప్రైవేటు హోటళ్లకు పోటీగా మాత్రం కాదని శ్రీ అంజయ్య విశదపరచారు.

ఇటువంటి క్యాంటీనులు చాల అవసరమని, వాటి స్థాపనకు కావలసిన సౌకర్యాలను పురపాలక శాఖ కల్పించాలని ఆయన పేర్కొనారు.

ఉపాధి గ్యారంటీ పథకాన్ని రాష్ట్ర మంతటికి విస్తరింప చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ అంజయ్య చెప్పారు.

నగరంలో జరిగిన మత కలహాలను ప్రస్తావిస్తూ, మత సామరస్యానికి అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మత కలహాలను నివారించే శక్తులను సహించబోమని ఆయన హెచ్చరించారు.

మంత్రి శ్రీ వెంకటస్వామి ప్రసంగిస్తూ ఈ రోజు ఇంట నగరాలలో 10 క్యాంటీనులు ప్రారంభిస్తున్నామన్నారు.

ఇది విజయవంతమైతే తాంబూకాస్థాయి వరకుతీసుకుపోవాలనుకుంటున్నామనిచెప్పారు.

ఈ క్యాంటీన్‌లలో పూర్తి భోజనం రు. 1.50కు లభిస్తుందన్నారు.

ఇటువంటి క్యాంటీనుల స్థాపనకు ప్రజలు ముందుకు వస్తే ప్రభుత్వం సహాయపడగలదని శ్రీ వెంకటస్వామి ప్రకటించారు.

మంత్రులు శ్రీ ఎం. ఎం. పాషా, శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి, శాసన సభ్యులు శ్రీయుతులు బి. కృష్ణ, పి. శివ ప్రసాద్, డి. కె. సమరసింహారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. శ్యామరావు ప్రభృతులు వేదికపై ఆసీనులయ్యారు.

మొదట నిత్యావసర సంస్థ అధ్యక్షులు శ్రీ సితల్‌సింగ్ లక్కడి స్వాగతం చెప్పారు.

—o:o—

పశ్చిమగోదావరిలో కిరోసిన్ ధరలు

ఏలూరు, జూలై 27 : కేంద్ర ప్రభుత్వం వారు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచిన కారణముగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఇంతకు పూర్వం నిర్ణయించిన కిరసనాయిల్ ధరలను సవరించవలసి వచ్చినది కనుక జులై 11వ తేదీనుంచి కిరసనాయిల్ నిల్వలు అయా కేంద్రాలు ఎదురుగా తెలుపబడినధరలకు మాత్రమే అమ్మవలసిందిగా జిల్లా కలెక్టరు శ్రీ బి. దానం గారు ప్రకటనలో తెలియజేశారు.

నేడు మెట్ల లోపు ఉన్న హోల్‌సేల్ డీలరునుండి తెచ్చిన కిరసనాయిలు అమ్మవలసిన రిటైల్ ధర రు. 1.79 పై. చొప్పున కొవ్వూరు, యర్రగూడెం,విడపనూరు, తణుకు, పెనుగొండ, మార్టేరు. లీటరు రు. 1.80పై. చొప్పున అత్తిలి, తాడేపల్లిగూడెం, గణపవరం, జంగారెడ్డిగూడెం, కాయ్యగూడెం, నర్సాపురం, పాలకొల్లు. లీటరు రు. 1.81పై. చొప్పున ఏలూరు, హనుమాన్‌జంక్షన్, పోలవరం భీమవరం, ఆకివీడు ఎట్టాలాలో అమ్మాలి. పదిమైళ్ల దూరం దాటితే, అదనంగా ఒకపైస ఎక్కువగా అమ్మాలి.

కిర్సినాయిలు హోల్‌సేల్ ధర లీటరు రు. 1.74 పై. నుండి రు. 1.76పై వరకు ఉంటుంది.

బొంబాయిలో పనికి పర్మిట్ యిచ్చే ఆలోచన

బొంబాయి, జూలై 27 : బొంబాయి నగరానికి ప్రజల వలసను నిరోధించడంకోసం నగర లో పనికి పర్మిట్ పద్ధతిని ప్రవేశపెట్టే ప్రతిపాదన ౨ మహారాష్ట్ర ప్రభుత్వ గట్టిగా పరిశీలిస్తున్నట్లు ఇక్కడ విశ్వసనీయ గా తెలియవచ్చింది.

నగరంలోకికొత్తగా వచ్చినవారు పని పర్మిట్‌ను చూపిస్తేనే నగరంలో స్థిరపడడానికి వీలుకల్పించే ఈ పద్ధతి పరిణామాలను [న్యాయపరమయినవి] ప్రభుత్వం పరిశీలిస్తోంది. అలాంటి పద్ధతిని ప్రవేశపెట్టడం వల్లనే నగర జనాభా పెరుగుదలను అరికట్టడం సాధ్యమని భావిస్తున్నారు. ప్రస్తుతంలోని కొన్ని దేశాలలో పనికోసం పర్మిట్ పద్ధతి చాలా కాలంగా అమలులో వుంది.

అగ్నిబాధితులకు సర్వారాయ టెక్స్‌టైల్స్ సహాయం

కాకినాడ, జులై 27 : స్థానిక సర్వారాయ టెక్స్‌టైల్స్ మేనేజిమెంటు, సిబ్బంది, కార్మికులు కాకినాడ సర్వారాయ టెక్స్‌టైల్ మిల్లునకు ఎదురుగానున్న పట్టిలపేట లో 9వ తేదీన జరిగిన హృదయవిదారక అగ్నిప్రమాదములో 22 ఇండ్లు దగ్ధమై 53 కుటుంబములు నిరాశ్రయులైన వందలకుటుంబములలో ఒక్కొక్క కుటుంబమునకు రు. 200ల చొప్పున సుమారు పదివేల రూపాయలకుపైగా అందజేశారు. మిల్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మేకా అచ్యుతరామయ్య గారి భార్య కుటుంబములకు ఈ సహాయం అందజేసి, తమ సానుభూతి తెలియజేశారు.

—o:o—

నక్సలైటు రామకృష్ణయ్య పట్టివేత

వెంకటగిరి, జులై 27 : శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురంలో జరిగిన ఒక దొమ్మీ కేసులో ముద్దాయిగా పోలీసు నిర్బంధంలో ఉండి కోర్టు తీర్పు సందర్భంలో జనతప్పించుకొని పోయి, 6 నెలలుగావారాలో పుష్పపాల్లగల్లి గ్రామనివాసి, నక్సలైటు శ్రీ పులి రామకృష్ణయ్యను ఈ నెల 14 తేది, నెల్లూరు జిల్లా నిజామాబాద్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. నారసింహారెడ్డి ఇంటిలో ఉన్న సమయంలో పసికట్టి పట్టుకొని అరెస్టు చేశారని తెలియవచ్చింది

జీతాలులేక టీచర్ల ధర్నా

సామర్లకోట, జులై 27 : సామర్లకోట మునిసిపల్ మేనేజిమెంటులో పని చేయుచున్న ఉపాధ్యాయులకు ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించని కారణంగాను, జూన్ నెల జీతం ఈ రోజు వరకు ఇవ్వని కారణంగాను, నిరవసగా ఈ నెల 18వ తేదీనుంచి దశలవారీగా చేయు ఆందోళనలో ఒక భాగంగా, ఈ 18న టవున్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యాన మునిసిపల్ ఆఫీసు ఎదుట ఉపాధ్యాయులు ధర్నా చేయడం మొదలుపెట్టారు. టీచర్స్ యూనియన్ [ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. వి. ప్రసాదరావు సభ్యులకు స్వాగతం చెప్పారు.

టీచర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణ ధర్నా చేయుటకు కారణాలు వివరిస్తూ, మునిసిపల్ యాజమాన్యానికి, విద్యాశాఖ వారికి బకాయిలు విషయంలో సరియైన అంగీకారం లేని కారణంగా 81—82 సం.రకు నిడుదల చేయవలసిన విద్యా గ్రాంట్లను జిల్లా విద్యాశాఖాధికారి విడుదల చేయలేని కారణంగా పరిస్థితి విషమించిందని తత్ఫలితంగా ఉపాధ్యాయులకు జీతాలు లేవని చెప్పారు.

మునిసిపల్ ఆఫీసుకు ఎదుటగా వేసిన ఉపాధ్యాయుల ధర్నాశిబిరాన్ని రాష్ట్ర జూనియర్ ఉపాధ్యాయపరిషత్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ మాలెత్తపూడి వీరభద్రరావు ప్రారంభిస్తూ, రెండవసారి సామర్లకోట మునిసిపల్ ఉపాధ్యాయులు పిలిపించబడి అందోళనకుగురి కావడం విచారకరమని, వెంటనే మేనేజిమెంటు జీతాలు చెల్లించాలని కోరారు.

స్థానికశాసనసభ్యులు శ్రీఉండవిల్లి నారాయణమూర్తి, సభ్యులు శిబిరాన్ని దర్శించి, తమ సహకారాన్ని పూర్తిగా అందిస్తామని హామీనిచ్చారు.

మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. సి. సుబ్బారావు, మునిసిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. మువ్వురరావు సభ్యులు మాట్లాడారు.

18వ తేదీన సర్వశ్రీ కె. సుభాన్‌సింగ్, వి. సత్యనారాయణ, టి. తిరుపతిరావు, ఎ. రామచంద్రమూర్తి, వి. రంగారావు, ఆర్. భీమన్న, నరసింహారావు, భావనాఋషి, ఎ జుల్లెయ్య, ఎం.రామకృష్ణారావు, శ్రీయుతులు టి. మేరీ కృపాగ్రేస్, ఎం మంగతాయారు, టి ఎం. వి. రత్నమణి, వి. రత్నకుమారిగారలు ధర్నాలో పాల్గొన్నారు.

పన్ను చెల్లింపుదారులు !

చెల్లించిన ఆదాయం పన్ను మీ బాతాకు జమపడేట్టు చూడండి

మీరు పన్ను చెల్లించిన అథరైజ్డు బ్యాంక్ ఇచ్చే చలాన్ కౌంటర్ ఫాయిల్ ఆధారంగా మీరు చెల్లించిన పన్నును మీ బాతాకు ఆదాయం పన్ను అధికారి జమకట్టుకుంటారు.
మీరు చెల్లించిన పన్ను ఐ.టి.ఓ. రికార్డులలోని మీ బాతాకు వెంటనే పూర్తిగా జమ పడాలని మీరు ఇష్టపడతారు కదా
అయితే ప్రతి చెల్లింపుకు తగిన చలాన్ ఫారము ఎన్నిక చేయండి.
వివిధ తరహాల ఆదాయం పన్ను చెల్లింపులకు వేర్వేరు చలాన్ ఫారాలున్నాయి.

చెల్లించే పన్ను :	చలాన్ ఫారము	పట్టి రంగు
అడ్వాన్సు పన్ను:		
కంపెనీలు	1(ఐ.టి.యన్.యస్. 35 ఎ)	ఎరుపు
ఇతరులు	7(ఐ.టి.యన్.యస్. 35)	నీలం
సెల్ఫ్ఎసెస్‌మెంట్ పన్ను		
కంపెనీలు	3(ఐ.టి.యన్.యస్. 166)	ఎరుపు
ఇతరులు	11(ఐ.టి.యన్.యస్. 166 ఎ)	నీలం
మూలంలో రాబట్టిన పన్ను		
వేతనాలనుండి	9(ఐ.టి.యన్.యస్. 191)	నీలం
ఇతర చెల్లింపులు		
కంపెనీలకు	2(ఐ.టి.యన్ యస్. 39 ఎ)	ఎరుపు
ఇతరులకు	8(ఐ.టి.యన్.యస్. 39)	నీలం

చలాన్ మీద ఎడమ వైపు పైమూలలో నంబరు గుర్తించారు.
రెగ్యులర్ అసెస్‌మెంట్ మీద చెల్లించవలసిన పన్నుకు ఆదాయం పన్ను అధికారి మీకు తగిన చలాన్ ఫారము సప్లయి చేస్తారు.
సరయిన చలాన్ ఫారము ఉపయోగించకపోతే వర్గీకరణలో తప్పులు రావచ్చు.
చెల్లించిన పన్ను వెంటనే మీ బాతాకు జమపడకపోవచ్చు.
చలాన్ ఫారము సరిగ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుర్మతినామ సం. ఆషాఢ బ. ద్వాదశి

1981వ సం. జులై 28: మంగళవారము, బ. ద్వాదశి: వ. 3.55, మృగశిర: సా. 5.37 వర్జ్యం: రా. 1.27 మొదలు 2.57 వరకు.

1981వ సం. జులై 29: బుధవారం. బ. త్రయోదశి వ. 1.28, ఆర్ద్ర: వ. 3.59, వర్జ్యం: రా. 3.17 మొదలు 4.47 వరకు.

ఒరులేయవి యొనరించిన పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులు వి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
[మహాభారతము]

శ్రీ దుర్మతినామ సం. ఆషాఢ బ. ద్వాదశి: మంగళవారం

పంచదార దిగుమతులు

ఈ సంవత్సరం "స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను" వారు 2,14,000 టన్నులదాకా పంచదార దిగుమతి చేసుకొనవచ్చునని తెలుస్తోంది. ప్రపంచం మొత్తంమీద చక్కెర వెలలు పడుతున్నాయి. అందుచేత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషనువారు కొందామనుకున్నంత సరుకు సరఫరా కావచ్చునని వార్తలు సూచిస్తున్నాయి. ఇంతదాకా సుమారుగా 1,88,000 టన్నుల పంచదార సరఫరాకి గట్టి ఒప్పందాలు జరిగినట్లు తెలుస్తోంది. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను వారు ఒప్పందం చేసుకుంటున్న వెలలకి దిగుమతి కర్చులు వగయిరాలు కలిపితే అమ్మకానికి నిర్ణయింపబడే వెల క్వింటాలుకి రు 534 కావచ్చునని లెక్క వెయ్యబడింది. ఈ వెలని ప్రభుత్వంవారు ఆమోదించాలి. ఏది ఏమయినప్పటికి వినిమయదారులకి లభ్యమయ్యే ధర రు. 284 దాకా పోవచ్చునని కొందరు అంచనాలు వేస్తున్నారు. పంచదార పూర్తిగా చవుకధర అంగడులద్వారా అమ్మటం జరిగితే క్వింటాలుకి రు 284 వరకు సబ్సిడీ అవసరం అవుతుందిట. ప్రస్తుతం వెలపరిందే ధర రు 350 ఉండికనుక, ఇంత సబ్సిడీ అవసరం అవుతుంది. ఆర్థికమంత్రిత్వ శాఖవారు సబ్సిడీకి అంగీకరించకపోయినట్లయితే దిగుమతి అయిన పంచదార స్వేచ్ఛా విపణిలోకి పోవలసి వస్తుంది ధర అధికంఅయి అమ్ముడుపోదని భయపడే వారు దిగుమతి అయిన చక్కెరని "బఫర్ స్టాక్"లో కలపమని సూచిస్తున్నారు. బఫర్ స్టాక్ దీనితో 5 లక్షల టన్నులు అవుతుందని అంచనాలు వేస్తున్నారు. ఎక్కువధర పెట్టి కొని సబ్సిడీల ద్వారా తక్కువ ధరలకి అమ్మటం కొంచెం వింతగానే తోస్తుంది. సబ్సిడీల భారాన్ని భరించేది జనసామాన్యమేకాని మరెవరూ కాదు పంచదార వెల ఒక పరిమితిని దాటరాదన్న నిర్ణయమే ఇటువంటి విధానాలకి దారితీస్తోంది. గోధుమ దిగుమతుల వలెనే చక్కెర దిగుమతులకి అసలు కారణాలు ఏమిటో లోతుగా వెతికి తెలుసుకొనటం మంచిది అన్ని బాధ్యతలని స్వీకరించి వాటిని నిర్వహించే సామర్థ్యం ప్రభుత్వ యంత్రాంగానికి ఉందనటానికి వీలు లేదు ఆహార పదార్థాలకన్నా ముఖ్యమయినవి లేవుకాబట్టి వీటి విషయములో తగిన నిర్ణయాలు తీసుకొనటం శ్రేయస్కరం. ప్రపంచంలో ఏదేశాలు ఆహారం విషయంలో సమృద్ధిగా ఉంటున్నాయో, ఏవి లోటులతో బాధపడుతున్నాయో ఇంచుమించు అందరికీ తెలుసు విజయాలు సాధించిన వారి పద్ధతులని అనుకరించి వాటిని ఈదేశంలో వినియోగించుకొనటానికి ప్రయత్నించాలి పరిశ్రమల విషయంలో ధైర్యంచేసి కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లే వ్యవసాయం విషయంలోనూ కొన్ని నిర్ణయాలు తీసుకోనటంలో తప్పులేదు.

వరద భీభత్స

దేశంలో కొన్ని ప్రాంతాలలో అనావృష్టి మూలంగా జనం త్రాగడానికి సైతం నీరులేక నానా అవస్థలు పడుతుంటే మరికొన్ని ప్రాంతాలలో ప్రత్యేకించి రాజస్థాన్, అస్సాం, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో విపరీతంగా వర్షాలు పడటంవల్ల నదులు పొంగి వేలాది గ్రామాలు జలమయమై లక్షలాది జనం నిర్వాశితులయ్యారు. రాజస్థాన్‌లో రైలు మార్గాలు, వంతెనలు బాగా దెబ్బతిని కోట్లాది రూపాయల నష్టం సంభవించింది. ఈరాష్ట్రంలో భారీఎత్తున ప్రాణనష్టంకూడా కలిగినట్లు వార్తలు తెల్పుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో గంగా, యమునా నదులు పెక్కుచోట్ల ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. అస్సాంలో అపారమైన విలయం సృష్టించిన బ్రహ్మపుత్రవరదలు తగ్గుముఖం పట్టినప్పటికి బీహార్ పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నది ఈ రాష్ట్రాలలో వర్షాధిక్యతవల్ల పరిస్థితి ఇలాఉంటే ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ప్రధానంగా రాయలసీమ, దాని పరిసర ప్రాంతాలలో అనావృష్టి మూలంగా ప్రజలు మంచినీటికి కూడా కటకట పడవలసి వస్తోంది. వరద పీడితులకు తక్షణ సహాయం అందజేసి, పునరావాసం కల్పించటం ఎంత అవసరమో, అనావృష్టి బాధితులకు నీటి సరఫరా వసతులు కలిగించటంకూడా అంత ప్రధానం. ఈ రెండు కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికపైనే అమలు జరగాలి వరద బాధితులకు ప్రభుత్వ సహాయంతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాలవారి సానుభూతి, సహకారాలుకూడా అవసరం. వరదలు, అనావృష్టి సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుడప్పుడు - పరిస్థితి విషమించినప్పుడు - కొన్ని పథకాలను వల్లె వేస్తున్నప్పటికీ, వాటి అమలుకు గట్టిగా కృషి జరుగుతోందని చెప్పే వీల్లేదు. ఇకనైనా ఈ విషయంలో శ్రద్ధవహించి, ఏటా సంభవిస్తున్న కోట్లాది రూపాయల ఆస్తినష్టాన్ని, ప్రజల ఇక్కట్లను నివారించే ప్రయత్నం జరుగుతుందని ఆశిద్దాం.

మతాలమార్పు-మీనాక్షిపురంపాఠం

తమిళనాడులోని రామనాథపురం జిల్లా మీనాక్షిపురంలో కొందరు హరిజనులు ఇస్లాంమతం స్వీకరించిన వార్త దేశంలో కొంత సంచలనం కలిగించింది. సెడ్యూలు కులాలవారు క్రైస్తవ మతాన్ని స్వీకరించడం వాళ్ళ కాలంగా చూస్తూనే ఉన్నాం. మనవరేలు చూపించే కొన్ని లౌకిక సౌకర్యాల కాశపడి మతాన్ని మార్చుకోవడం అందు కుముగులంగా సెడ్యూలుకోవడంకన్న. మతం మార్చుకున్నా, వాళ్ళు హిందూ సెడ్యూల్డ్‌కులానికి చెందిన వారిలో సంబంధ బాంధవ్యాలు జరుపుకోవడం సాగుతూనే ఉంది. అమ్మవారి జాతర్లలో పాల్గొనడం కలదు. మతంమార్చుకున్నా, హిందూ మతంలోని హరిజనులపట్ల వారికి నేటి ప్రభుత్వాలు ముకూర్చుకున్న ప్రత్యేక సదుపాయములు, అస్పృశ్యతనుండి కూడా అందిస్తున్నందున వీరు ఉభయత్రా లబ్ధి పొందుతూ జోడాపులపాడి (వాడుతున్నారు. ఈ సౌకర్యాల ప్రభావమేనా ఉండే కొందరు నాయకులు ఉన్నత వర్గాలవారే హిందువులసీడఅనాయకులైన హరిజనులలో (అమాయక, విద్యేతర్ల పురిగొల్పుతున్నారు. కొంచెం హెచ్చుతగ్గులు అన్నీతే, ఈ పరిస్థితులు అన్ని రాష్ట్రాల్లోనూ సాగుతూనే ఉన్నాయి. అయితే, మీనాక్షిపురం ఉదంతంలో 'హరిజనులు ముస్లిం మతాన్ని స్వీకరించడమే విశేషం. హిందూ ఉన్నతవర్గాలవారు తమకు చేస్తున్న అక్రమాలకిమార్పు పరితపిస్తున్నారనుకొని వారు ఇస్లాం మతంలోకి మారారు. ఆ పరిస్థితులు ఏమిటి? ఇక్కడ ఒక విషయం గ్రహించాలి. మతమార్పిడి ఎక్కువగా ఎవరు కారకులైనా వారిని శిక్షించితీరాలి. ఆ శిక్షలు ప్రజలలో వెల్లడి కావాలి. మదీర్ఘమైన ఫలితాలు వెల్లడి అవుతాయి. ఆర్థిక సంబంధమైన ఈ వర్గ పోరాటానికి మతమనే రంగు పూయడం శోచనీయం. మీనాక్షిపురంలో ముస్లిములుగా మారిన హరిజనులమ,ఆ పూరి అగ్రతరుగతుల వారంతా ఇప్పుడు సెడ్యూల్డ్ కులాలు వారికి కోట్ల బాపాయులు ఇస్తుంటే కలిగిన్నట్లుగా ఉన్నారు. వారు కుంటున్నారుగాని హిందువులు లోపాయికారీగా ఇస్తున్నారు. ఇలాంటి ప్రకారం, హరిజనులను ఇస్లాంలో ఎక్కించుకోవడంలోనూ ఇదేమీ కాదు. మీనాక్షిపురంలో అగ్రజాతులు దేవతలు. వారు కొంచెం పెద్ద వ్యవసాయం కలవారే. అంటరాని వారు అంటూ అన్నగా హరిజనుల మీద దౌర్జన్యం చేస్తారు చేశారో విజారీపడుతుంది. అలా హరిజనులు ఉన్నవర్గాల ఆగ్రహానికి పాత్రులైతే, వారు మతం మార్చుకున్నంత మాత్రాన వారికి కలిగిన కష్టనష్టాల్లో కొన్నిటికు తాయో తెలియకుండాపోతాయి. కొందరు మారిన మన్నట్టుగా మతాధిపతులు ప్రయోగం ఉన్న అవకాశాన్ని వారికి తెలియజేస్తారు. కొంచెం లోపాయికారీ ఇస్తారు. కొంచెం ఇస్తారు. ఇలా ఇస్తూ ఇస్తూ ఇస్తూ

గుంటూరు హిందూ కళాశాలలో 23వ తేదీన అధ్యాపకులు తమ జీతాల సమస్యపై కళాశాల ముందు నిరాహారదీక్ష జరిపినప్పటి చిత్రం. అధ్యాపకుడు శ్రీ ఎస్. పూర్ణచంద్రరావు, డిపార్ట్‌మెంట్ శ్రీ ఎం. సి. చంద్రశేఖర్, అధ్యాపకుడు శ్రీ సి. రామారావులు చిత్రం మధ్యలో వున్నారు.

ఔత్సాహిక చిత్రకళాప్రదర్శన

చిత్రకారుడు శ్రీ వెల్లటూరు పూర్ణానందశర్మ కార్యదర్శుకత్వంలో నవరంగ్ చిత్రకళానికేతన్ వారు ఈ ఏడాది మే నెలలో వెల్లటూరులో నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ అప్పం, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, ఒరిస్సా మొదలయిన ప్రాంతాలనుండి సుమారుగా నూటయాభై మంది అవుత్సాహిక చిత్రకారులు తమ చిత్రాల ద్వారా పాల్గొన్నారు.

ప్రకృతి సౌందర్యానికి, పుష్టికలిగి ప్రజానికి కళాకారుడు స్పందించటం సహజం. ఈ చిత్రకళా ప్రదర్శనలో ప్రకృతి సౌందర్యాన్ని చిత్రకళా దర్శనం పట్టిన వన్నె చిత్రాలు ఎన్నో వున్నాయి. రంగుల మేళవింపు దృష్ట్యా రేఖా విన్యాసం దృష్ట్యా యిందులో చక్కని చిత్రాలు అత్యుత్తమస్థాయిని అందుకున్నాయి. ప్రదర్శనలో మరో ప్రత్యేక విశేషమంటే చిత్రకారుడు



వెల్లటూరులోని నవరంగ్ చిత్ర కళా నికేతనంవారు 1981 మే నెలలో నిర్వహించిన ప్రాంతీయ ద్వితీయ చిత్రకళా ప్రదర్శనలో ప్రథమ శ్రేణి బహుమతి పొందిన చిత్రం "ఇందుమతి స్వయంవరం". చిత్రకారుడు శ్రీ ఎ. అప్పారావు [అవకాశాల్లో].

సౌందర్యానికే కాకుండా సమాజంలోని ఉన్నతులకు కూడా స్పందించగలదని నిరూపణగావడం. ఇందుకు ఉదాహరణగా విరాగ్యులు, వెలుగు వీడలు, భిక్షువులు చేసేవాడు, ఆకలిసమ్మె, శ్రమజీవులు మొదలైన చిత్రాలు నిలుస్తాయి. ఇటువంటి చిత్రకళా ప్రదర్శన పరదేశం నలుమూలల్లో గల అవుత్సాహిక చిత్రకారులు తమనైపుణ్యాన్ని మార్చితో ప్రదర్శించడానికి తగిన అవకాశం లభిస్తుంది.

ఈ ఏడాది ప్రదర్శనలో గౌతమ జనకం జలవర్ణ చిత్రానికి అత్యుత్తమ బహుమతిగా వెర్ణ పతకం లభించింది. రాజమండ్రికి చెందిన అవుత్సాహిక చిత్రకారుడు శ్రీ ఎ. వెంకటేశ్వర్రావ్ దీనిని చిత్రీకరించారు. సాంప్రదాయక చిత్రకళా పోకడలకు నీరాజనం పడ్డారు చిత్రం. అవుత్సాహిక చిత్రకళా ప్రదర్శనతో పాటుగా నిర్వహించిన ద్వితీయ ప్రాంతీయ చిత్ర కళా ప్రదర్శనలో స్వర్ణ పతకం పొందిన తైలవర్ణ చిత్రం "భీముని పట్ట దృశ్యం" రంగుల మేళవింపు దృష్ట్యా విశిష్టమైన పరిశీలనాత్మక చిత్రమిది.

ప్రదర్శనలో పది చిత్రాలకు ప్రథమ శ్రేణివిగా న్యాయనిర్ణేతలు నిర్ణయించి నగదు బహుమతులను యిచ్చారు. ఉజ్జయినికి చెందిన డాక్టర్ విష్ణు భట్నాగర్ 'చర్చ్ అవ్ పచమాధి', పూనాకు చెందిన జోషి చిత్రం, స్కెలులాబ్ టవున్, రాధాకృష్ణ 'స్వేచ్ఛా విహంగం' మొదలైన చిత్రాలకు బహుమతులను యివ్వడంలో న్యాయ నిర్ణేతలు చూపిన మెలకువ అభినందనీయం. ఇటువంటి బహుమతుల వలన చిత్రకారులలో తగు వుత్సాహం వెల్లి విరిసి భావి కాలంలో చక్కని చిత్రకారులుగా పేరుప్రతిష్ఠలు గడించుకోవడానికిదోహదమవుతుంది. అవుత్సాహిక చిత్రకారులకు ఏటేటావెన్ను అట్టహాసంలో ముందంజ వేస్తున్న నవరంగ్ చిత్రకళానికేతన్ వారు, ముఖ్యంగా సంస్థ వ్యవస్థాపకులు, కార్యదర్శి శ్రీ వెల్లటూరి పూర్ణానంద శర్మగారు అభినందనీయులు.

— కశింకోట ప్రభాకరదేవ్

అఖిలభారత జీవితభీమా ఏజంట్ల మహాసభ

విజయవాడ, జులై 27 : 3వ అఖిలభారత జీవిత భీమా ఏజెంట్ల మహాసభలు ఆగస్టు 5 నుంచి 7 వరకు విశాఖపట్నం సాంబమూర్తి కళామందిరంలో జరుగనున్నాయి. ఏజెంట్ల విజయవాడ, ఎల్‌ఐసియన్ కమిటీ సిఫారసు లకు అనుగుణంగా ప్రభుత్వం తన పెట్టిన మార్పులపై చర్చలు జరుగుతాయని ఏజెంట్లు కోర్కెల అనేక సమస్యలనుగూర్చి కూడా సవివరమైన చర్చ జరిగి భవిష్యత్ కార్యక్రమం రూపొందింపబడుతుందని మచిలీపట్నం డివిజనల్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ని బాబూరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

సాదత్ సలహా

కెయిరో, జులై 27 : లెబనాన్‌పై ఇటీవల జరిపిన దాడులకు ఇజ్రాయెల్

కాల్పుల ప్రారంభంపై పాలస్తీనా గెరిల్లా వర్గాలలో అభిప్రాయ భేదాలు

బీరూట్, జులై 27 : ఇజ్రాయేల్‌పై పోరు ప్రారంభించాలా వద్దా అనే విషయంలో పాలస్తీనా గెరిల్లా వర్గాలలో అభిప్రాయ భేదాలు ఉన్నాయి. అయితే దక్షిణ లెబనాన్‌లో కాల్పుల విరమణ ఇంకా అమలులోనే ఉన్నట్టే ఉన్నది.

కాల్పుల విరమణ జరుపవలసిందిగా పాలస్తీనా విమోచనా సంస్థ అధ్యక్షుడు యాసర్ అరాఫత్ పిలుపును పాటించలేదని ఒకవర్గం గత రాత్రి పునరుద్ఘాటించింది. దక్షిణ లెబనాన్‌నుంచి ఇజ్రాయేల్‌లో పోరు సాగిస్తుంది.

పాలస్తీనా విమోచనా సంస్థ శాంతి ఒడంబడికకు కట్టుబడి ఉంది. గత 36 గంటలలో దక్షిణ లెబనాన్‌లో ఎట్టి సంఘటనలు జరుగలేదు. కాల్పుల విరమణకు అంగీకరించవలసిందిగా పాలస్తీనా గెరిల్లాలపై సౌదీ అరేబియా వత్తిడి తెచ్చినదని పి. ఎల్. ఎల్. పి. జి. సి. పేర్కొన్నది.

శత్రువుకు లాభించే ఎట్టి చైఖరిని మేము అవలంబించము. పాలస్తీనా విమోచన జనరల్ కమాండ్ పామ్ పేర్కొన్నది.

ఇజ్రాయేల్ విమానాలు బీరూట్‌పైగా వెళ్లాయి.

సెప్టెంబరు విభిన్న లెబనీస్‌వర్గాలతో రౌండు టేబుల్ సమావేశం జరుపడానికి అరబ్ లీగ్ సంఘం అంగీకరించింది.

సవ్మెల నిషేధం : ప్రముఖుల విమర్శ

(9వ పేజీ తరువాయి)

క్రిందనే అత్యవసర సర్వీసులలో సమ్మెలను నిషేధించే అధికారం ప్రభుత్వానికి యిరవై వరకే దాఖలుపడి ఉంది

కార్మిక సంఘాలు చెబుతున్నది ఒక్కటే ఏ సర్వీసులయినా అత్యవసర సర్వీసుగా ప్రకటించే హక్కు ప్రభుత్వానికి కాకుండా పార్లమెంటుకు మాత్రమే ఉండాలని. ఎందుకనగా యీ అధికారాలను ప్రభుత్వం దురుపయోగంచేసే సావకాశం ఉంది , అని శ్రీ కొత్వాల్ బొంబాయిలో పేర్కొన్నారు.

ఆర్డినెన్స్ కార్మిక వ్యతిరేకం అని, బొంబాయిలోని మునిసిపల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహాబలశెట్టి విమర్శించారు.

"ఇది మంచి అత్యవసర పరిస్థితికి వాడాల్సి వస్తుంది" అన్నారు.

వేతనాల చెల్లింపుకు, ఉద్యోగుల పని పరిస్థితుల మెరుగుదలకు కొన్ని రోజుల క్రింట బొంబాయి నగరపాలక సంస్థలోని గుర్తింపబడిన మునిసిపల్ మజ్దూర్ యూనియన్ ఆందోళన సాగిస్తున్నది

మహారంజన్‌రాయ్

సమ్మెల హక్కును ఎట్టి పరిస్థితులలోనూ కార్మిక వర్గం వదులుకోజాలదని, సి. ఐ. టి. యు. జనరల్ కౌన్సిల్ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ మహారంజన్‌రాయ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి హెచ్చరిక చేశారు.

ఆర్డినెన్సుపై వ్యాఖ్యానిస్తూ సి. ఐ. టి. యు. విలేఖరితో ఆయన ఇలా అన్నారు. శ్రీమతి గాంధి విరంకుశ పాలనకు, కార్మిక వర్గం హక్కులపై దాడికి ఈ ఆర్డినెన్సు మంచి ఉదాహరణ "క్రూర, కఠిన, కాఠిన్యాన్ని కార్మికవర్గం సహించాలట, దాన్ని వ్యతిరేకించడానికి సాధారణ సమ్మెతో ఎవో అన్ని చర్యలూ తీసుకోగలదు, శ్రీమతి గాంధి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఒకవంక అత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ ఉంటే, కార్మిక ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రధానమంత్రి ప్రయత్నిస్తున్నారు" అని శ్రీ రాయ్ పేర్కొన్నారు

ఎఫ్. ఏవ్. ఖాన్

సమ్మెలను నిషేధిస్తూ, కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్సు సరయిన పంథా అనుసరించిన చర్య అని ఐ.ఎన్.టి.యు.సి. కర్ణాటక విభాగం అధ్యక్షులూ, కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ కోశాధికారి, శ్రీ ఎఫ్. ఎం. ఖాన్ సమర్థించారు.

సమ్మెలకు పిలుపునిస్తూ, కొన్ని కార్మిక సంఘాలు దేశానికి హాని కల్గిస్తున్నాయి అని ఆయన విమర్శించారు.

ఈపూరు సమితిలో బస్సు సౌకర్యాల కొరత

విజయవాడ, జులై 27 : గుంటూరుజిల్లాలోని ఈపూరు పంచాయతీపరిధి దాదాపు 20 సం. పూర్తి అయింది. ఈ మధ్యనే ఈపూరు తాలూకాగా తేరారు. ఈ సమితిలో 39 పంచాయతీలు గలవు. తాలూకాగా 35 రెవిన్యూ గ్రామాలు, దాదాపు 85 హేబిటేషన్ గ్రామాలు ఉన్నవి. జనాభా 83281. ఈసమితి మొత్తము విస్తీర్ణము 1007 చ.కి.మీటర్లు. ఇందులో 40677 హెక్టార్ల భూమి దాదాపు లక్ష ఎకరాల అడవి ప్రాంతం గలదు. ఈ సమితిలో 4 ఉన్నత పాఠశాలలు, 110 ప్రాథమిక పాఠశాలలు గలవు. వీటిలో 22 పాఠశాలలకు మాత్రమే బిల్డింగ్ సౌకర్యములుండు. మిగిలిన పాఠశాలన్నీ బజారు పాఠశాలలే. మొత్తం గ్రామాలలో 29 మటుకు విద్యుద్దీకరణ జరిగింది. రోడ్ల పరిస్థితి చూస్తే చాలా అధ్వాన్నంగా ఉన్నది. మొత్తం రోడ్లు 179 కి.మీ. సమితి ఆఫీసులో ఉన్నవి. వీటిలో గ్రామాలకు బస్సు సౌకర్యము లేదు. అడవి ప్రాంతమైన వెల్లటూరు కుమర్ల చెరువు మొదలైన గ్రామాలనుండి తాలూకా కేంద్రమైన ఈపూరుకు రావాలంటే చుట్టు తిరిగి విజయవాడ మీదుగా రావలసిందే. సరవరావుపేట గాని గుంటూరు వెళ్లవలసిందే విజయవాడ రావలసిందే. ఈ పూరు ముప్పాళ్ల సరవరావుపేటమీదుగా గుంటూరుకు బస్సు నడపటం చాలా అవసరం. ఈ వెనుకబడిన ప్రాంతంలో విద్యార్థులు 16.3 శాతం ఉన్నది. స్త్రీలలో 7.9 శాతం ఉన్నది. దీనినిబట్టి ఈ ప్రాంతం ఎంత వెనుకబడి ఉన్నదో తెలుసుకోవచ్చు. సమితిగా దీనిని ఏర్పరచారు.

బి. లవ్‌కుమార్

"సమాజం మారాలి" "విప్లవ రవ్వలు" నాటకాలతో లవ్‌కుమార్ రెండు సంవత్సరాలుగా పటిస్తున్నాడు. కేరళం సరదాగా నాటకాలలో ప్రవేశించాడు. అతనికి నటన వృత్తి కాదు. వేరే వృత్తి ఉన్నది. విజయవాడ పరిసర గ్రామాలలో ప్రదర్శితాలయిన నాటకాలలో అధికంగా అతను నటించాడు. అతని రూపం, వాచకం, గాంభీర్యత విలన్ పాత్రలకు బాగా పరిపోతాయి. కమిక విలన్ పాత్రలంటే అతనికి ఇష్టం. సొంత వ్యాపారం ప్రారంభించినప్పటి నుంచీ నాటకాల వల్ల అతని ఆసక్తి కొంత తగ్గిందట. వయస్సు 30. విజయవాడ అతని స్వస్థలం. సినిమాలలో నటించే అవకాశం కోసం అతను యత్నిస్తున్నాడు. 'ఇన్‌స్పెక్టర్ జగన్' చిత్రంలో లవ్‌కుమార్ నటించాడు. ఇంకా కొన్ని చిత్రాలలో అవకాశం వచ్చే సూచనలున్నాయట. ప్రసాద్‌బాబు, బెజవాడ చంద్రకళల సహాయంతో నాటకాలలో ప్రవేశించాడు లవ్‌కుమార్. సినీ నటుడు ప్రసాద్‌బాబు వద్ద నటనలో లవ్‌కుమార్ శిక్షణ పొందాడు.

— వి.ఎస్. అవధాని



ఆయుర్వేద సుభాషితాలు

(గతసంచిక తరువాయి)

టాప్నం పార్శ్వపం తైలం
రక్తపిత్త ప్రదూషణమ్!
కఫ శుక్రామిహరం
కండూకోటవినాశనమ్ .

[చరక సంహిత]

అవ మూడె కారంగా యుంటుంది, వేడి చేస్తుంది. రక్తానికీ పిత్తానికీ చెరుపు చేస్తుంది, కఫాన్నీ శుక్రాన్నీ, వాతాన్నీ హరిస్తుంది, దురద, దద్దుర్లు, వీటిని పోగొడుతుంది.

పత్తిక్షోణ మ్పెరందం
తైలం స్వాదు పరం గురు!
వర్ధ్మ గుల్మాలిక పాను —
దరం విషమజ్వరమ్!!
రుక్ శోషాపచకటీ గుహ్యా —
కోష్ట పృష్ఠ త్రయోవుజలే ర్!

[అష్టాంగ సంగ్రహము]

వాతాస్రగ్గుల్మ హృద్రోగ —
జీర్ణ జ్వరహరం పరమ్!

[చరక సంహిత]

కృష్ణం త్వగ్యం వయ స్థాపి
మేధా కాంతి బల ప్రదమ్!

[భావ ప్రకాశము]

ఆముదం చేదు కారం తీపి రసాలు గలిగినది, మల బంధాన్ని హరిస్తుంది, తేలికగా జీర్ణం కాదు. బుద్ధి, బలాన్ని వృద్ధి చేస్తుంది.

మధూక తైలం మధురం
పిచ్చిలంతు పరం మతమ్!
కఫ పిత్త జ్వరం చైవ
దూరాం పిత్తం వినాశయే ర్!!

[భావ ప్రకాశము]

ఇప్ప మూడె తీపి వగరు రసాలు గలది, చిరుడ గలది, కఫ జ్వరం, పిత్త జ్వరం, శరీరంలోనుంటు పిత్తం వీనిని హరిస్తుంది.

కుసుంభ తైల మమ్లం స్వా —
దుష్ణం గురు విదాహి!
తక్కర్వ్యా మహితం బల్యం
రక్త పిత్త కఫ ప్రదమ్!!

[భావ ప్రకాశము]

కుసుమ మూడె పుల్లగా యుంటుంది. వేడి చేస్తుంది, తేలికగా జీర్ణం కాదు, గొంతులో మంటను కలిగిస్తుంది. కండ్లకు మంచిదికాదు శరీరానికి బలాన్నిస్తుంది. శరీరంలోని రంధ్రాల నుండి రక్తం స్రవించడం, కఫం వీనిని కలిగిస్తుంది.

ప్రియాలం తైలం మధురం
గురుశ్లేష్మాగ్ని వర్ధనమ్!

[చరక సంహిత]

సారపప్పు మూడె తియ్యగా వేడి, తేలికగా జీర్ణం కాదు, కఫాన్ని వృద్ధి చేస్తుంది.

[సశేషం]

—ఆయుర్వేద శిరోమణి
శ్రీ రాజరాజేశ్వరశర్మ, విజయవాడ

సర్వోదయ టెక్నికల్ & ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ I. T. I.
గణపవరం-534198 ప. గో. జిల్లా.

తేది 15-8-81 నుండి ప్రారంభముకానున్న ఈ దిగువ కోర్సులకుడైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ ట్రైనింగ్ (N. C. T. V. T.) భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన, సిలబస్ ననుసరించి శిక్షణ ఇవ్వబడును ఆప్లికేషన్ అండ్ ప్రాస్పెక్టస్‌కు రు. 5/— M.O. పంపుము

1. డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్) 2సం. S.S.C. Pass with Composit Maths.
2. ఫిట్టరు. 2 సం. S.S.C. Pass or Failed.

CORRESPONDENT.

మరణము



పూలపల్లి కృష్ణ బలిజకుల సంక్షేమ సంఘ మాజీ అధ్యక్షులు

కంచర్ల పెంటయ్యగారు

తన కుమార్తె గృహమున అనగా కృ. గో. జిల్లా కె. పెంటపాడులో 20—7—1981వ తేదీన హృద్రోగముచేత అకస్మాత్తుగా మృతి చెందినారని బంధు మిత్రులకు ఈ వార్త తెలుపుటకు చాలావింతించుచున్నాము. వీరివయస్సు 69 సంవత్సరములు.

ఇట్లు, కుల సంఘ అధ్యక్షులు
గంటా తులసీరావు&
వారి తమ్ముడు కుమార్తె గంటా వెంకటనర్సమ్మ,
అల్లుడు గంటా నర్సింహమూర్తి.

Andhra Pradesh State Electricity Board

స్పెసిఫికేషన్ No APT 27/81

"శ్రీశైలం 220/132 కె. వి. సబ్ స్టేషన్‌వద్ద వైండింగ్ మరియు అమరిక స్ట్రక్చర్లకు పౌండేషన్‌లు వేయుట, 220 కె. వి సర్కిట్ బ్రేకరు మరియు 220 కె. వి. బస్ స్ట్రింగింగ్ వగైరాలు బిగించుట. సర్కిట్ బ్రేకరు మరియు స్ట్రక్చర్లు బోర్డు వారిచే నిర్వహించబడును] కైట్రిస్టిక్టేటు వంటి సీలువేసిన టెండర్లు డిప్యూటీ సెక్రటరీ [బోర్డు మీటింగ్స్], ఏ. పి. స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 వారికి తేది 24—8—1981 నాడు సా. 12 గం. [ఐ ఎస్ టి] లోపుఅందుకోబడి, అదే రోజున సా. 3.30 గం. లకు [ఐ. ఎస్. టి.] హాజరైన టెండరుదారుల లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో రూమ్ నెం. 304, SET [ప్రాజక్ట్స్], విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 వద్దన తెరువబడును.

స్పెసిఫికేషన్ ఒక్కొక్కటి ఖరీదు రు. 50. స్పెసిఫికేషన్ కాపీలను మా శ్రీశైలం నిర్మాణకందారుని కార్యాలయం వద్దనికి రూం నెం. 306 నుండి ప్రతి స్పెసిఫికేషన్ కాపీ ఖరీదు శ్రీ రెడ్డి రు. 50 లను సీఆఫీసర్, ఏ. పి. స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాదు—500049 వారి పేర్న ఇండియన్ బ్యాంకు మెయిన్ హైదరాబాద్ వద్దనుండి ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకునుండి డ్రాఫ్టు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి పొందవచ్చును. ఇతర విధములైన చెల్లింపు పద్ధతి అంగీకరించబడదు. స్పెసిఫికేషన్ కాపీ కావలసిన వారు మాత్రము స్పెసిఫికేషన్‌కు వసూలయిన కోట్ తీసుకోవలెను. ఒకసారి చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు.

తేది 8—8—81 తర్వాత నుండి స్పెసిఫికేషన్‌లు అమ్మకానికి సిద్ధంగా వుండవు.

(సం) ER. కె వి కుమారదత్,
మేనేజింగ్ ఇంజనీరు,
టెక్నికల్ [ప్రాజక్ట్స్]

ఫోన్ : 30506 Extn 294 & 38029
తంతి : 'SETEC'
విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049.
DIPR No.1361/C3/Advt-II/81

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వారి కార్యాలయం,
ముషీరాబాద్, హైదరాబాద్ 500020

No. COS(CON)/DIS/55-11/80-SPD తేది: 17 జులై 1981

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ యొక్క చైఫ్ మెకానికల్ అండ్ జనరల్ మానేజర్‌వారి ఉత్తర్వు ప్రకారం యీ క్రింద తేదీలలో "స్క్రాప్ వాహనములు" "ఉన్నవి వున్నట్లే ఉన్న చోటికి" అను పద్ధతిలో

1981 ఆగస్టు 19న హైదరాబాద్ వద్ద
1981 ఆగస్టు 21న కరీంనగర్ వద్ద
1981 ఆగస్టు 24న విద్యాధరపురం, విజయవాడ వద్ద
1981 ఆగస్టు 26న రామాంజనేయపురం, కడప వద్ద
1981 ఆగస్టు 28న విజయనగరం వద్ద

టెండరు - కం - అమ్మకం

టెండరు ఫారములు తిరుగు జవు యివ్వబడును రు. 10—45 [అక్షరాలా పది రూపాయలు మరియు నలుబది అయిదు పైసలు మాత్రం] లెక్కలుగా చెల్లించినవి, చీఫ్ స్టోర్స్ ఆఫీసర్ [డిస్పోజల్] హైదరాబాద్/కరీంనగర్/విజయవాడ/కడప / విజయనగరం వారికి రు. 14 [అక్షరాలా పదునాలుగు రూపాయలు మాత్రం] మనియార్డరు ద్వారా చెల్లించినచో టెండరు ఫారములు అమ్మకమునకు లభించును.

ప్రతి స్క్రాప్ వాహనమునకు ధరావత్తు క్రింద రు. 6000 [అక్షరాలా ఆరు వేల రూపాయలు మాత్రం]ను డిప్యూటీ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, ఏ. పి. ఎస్.ఆర్. టి.సి./హైదరాబాద్/కరీంనగర్/విజయవాడ కడప విజయనగరం రీజియన్ వారిపేర్న డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించి, టెండరులో పాటుగా పంపవలెను. ధరావత్తు సొమ్ము డిపాజిట్‌ను ఏరియా కాంపెంబంధించినదగు డిప్యూటీ చీఫ్‌లెక్కౌంటుఆఫీసరు పేర్న డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను. లేదా బ్యాంకుకు సంబంధించిన డిప్యూటీ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ వారికి లెక్కలుగా చెల్లించి, లెక్కపు రసీదును పొందవలెను. బ్యాంకుచెక్ డ్రాఫ్టులు మరియు మనీ రసీదులను టెండరువారు జతపర్చవలెను. చెల్లింపు అంగీకరించబడదు. తగినంత ధరావత్తు లేకుండా అందుకోబడు అవర్ణ తిరస్కరించబడును. హైదరాబాద్‌నకు సంబంధించిన డిమాండు డ్రాఫ్టును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ హైదరాబాద్, కరీంనగర్ / కడప విజయనగరం, విజయవాడ ప్రాంతాలకు సంబంధించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మీదను పొందవలెను.

సీలు వేసిన టెండర్లు చీఫ్ స్టోర్స్ ఆఫీసర్ [డిస్పోజల్] హైదరాబాద్/కరీంనగర్/కడప విజయవాడ విజయనగరం వారి యిష్టానుసారం వేలం తేదీన ఆ వేలం ప్రారంభించు ఒక గంట ముందుగా చేరునట్లు పంపవలెను.

టెండర్లు హైదరాబాద్ వద్ద ఆగస్టు 4న, కరీంనగర్ వద్ద ఆగస్టు 6న, జయవాడ వద్ద ఆగస్టు 9న, కడప వద్ద ఆగస్టు 11న, విజయనగరం వద్ద ఆగస్టు 13న అమ్మకం చేయబడును. ఆయా రోజుల్లో టెండర్లు ఆలస్యంగా అందినచో లేదా పాడైనచో యీ కార్పొరేషన్ బాధ్యత వహించదు.

టెండరు పద్ధతిలో రుసుము క్రింద రు. 10 [అక్షరాలా పదిరూపాయలు మాత్రం] వసూలు చేయబడును. ఇది తిరిగి యివ్వబడదు. పరిధి: ధరావత్తు రు. 1000 (అక్షరాలా వేయిరూపాయలు) మాత్రంలోపు వేలం పాటదారులకు వ్యక్తులు పొందవసూలు చేయబడును. ఇది వేలం ముగిసిన వెంటనే ఇందుకు సంబంధించిన అకౌంట్సు ఆఫీసర్ [ఎస్.&ఎస్] వారచే తిరిగి యివ్వబడును.

(సం) చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

DIPR No. 1358/C3/Advt-II/81

పశ్చిమగోదావరిలో తక్కువ వర్షం

ఏలూరు, జులై 27 : పశ్చిమ గోదావరి జిల్లాలో జూన్ నెల మొత్తం వీడ 708.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అయితే ఈ నెలలో సాధారణంగా 1084.5 మిల్లీమీటర్ల వర్షం పడవలసి ఉన్నది.

అదే విధంగా జులై నెలలో 1777.7 మిల్లీ మీటర్ల వర్షం పడవలసి ఉండగా, 13వ తేదీ వరకు 904.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని అధికారికంగా తెలియచ్చింది. [స్వ. వి]

కొల్లేటి పంట భూములకు రానున్న ముంపు ప్రమాదం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

ఏలూరు, జులై 27 : కొల్లేరు సరస్సు ప్రాంతంలోనివేలాది ఎకరాల పంటభూములల్లో వరినాట్లు వేయటం దాదాపు పూర్తి అయినది. రైతాంగం ఎలాంటి ఆందోళనలు లేకుండా గట్టు ఎక్కాం అనుకుంటున్నారు. అయితే ఈ భూములు గత సంవత్సరంవలె ముంపుకు గురి కానున్న ప్రమాదం పొంచి ఉన్నదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

కొల్లేరులోని పెద ఎడ్లగాడి వంతెన కాలను గుర్రపు డెక్క విపరీతంగా వట్టి వేసింది గతవిధాదిఅగస్టు ఇలాగే గుర్రపుడెక్క వట్టడంతోనీరు ఎగతట్టి పూలూరు, శ్రీపర్రు, కొణితి, పెణుగి మొదలుగా అనేక గ్రామాలకు చెందిన వేలాది ఎకరాల వరిపైరు నీట మునిగి పోయింది. అప్పుడు రైతులు ఆందోళనచేయగా, విజయవాడ ఇరిగేషన్ వర్క్స్ సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ వై. పి. సి చౌదరి అప్పటికప్పుడు సొమ్ము మంజూరు చేసి, రైతుల చేత గుర్రపు డెక్కను తొలగించేశారు. ఈ ఏడాది కూడా అదే విధంగా గుర్రపు డెక్క వంతెన కాలాలను వట్టివేసింది. అంతేగాక వంతెన దిగువన పాత రోడ్డు గట్టు ఉండటంతో, నీటి మట్టం క్రమేపీ పెరుగుతున్నదని పలువురు రైతులు చెప్పారు.

ఇప్పటికైనను ఇరిగేషన్ అధికారులు వెంటనే పడుంకట్టి గుర్రపు డెక్కనుతొలగించి పాత రోడ్డు గట్టును పరిశీలించకపోతే వేలాది ఎకరాల వరిపైరు మునిగిపోవటం కాగలదని వారు ఆందోళన వెలిబుచ్చారు.

పశ్చిమగోదావరిజిల్లా వృద్ధ కళాకారులకు సహాయనిధి

ఏలూరు, జులై 27: పశ్చిమ గోదావరి జిల్లాలోని వృద్ధులైన కళాకారుల సహాయార్థం కనీసం లక్ష రూపాయలతో ఒక సహాయ నిధిని ఏర్పాటుచేయనున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీ బి. దానం వెల్లడించారు.

జిల్లా సాంస్కృతిక వ్యవహారాల మండలి సమావేశానికి శ్రీ దానం అధ్యక్షత వహిస్తూ కళాకారులు ప్రభుత్వంపై ఆధారపడక స్వయంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ కె వి ఆర్ ఎన్. బాలసుబ్బారావు ప్రసంగిస్తూ ఈ జిల్లా సాంస్కృతిక కళారంగాలలో తమమానికం కావాలన్నారు.

శ్రీయుతులు మద్దాల రామారావు, పరిమెళ్ల లక్ష్మణరావు ప్రభృతులు ప్రసంగించారు.] అనంతరం నాటకంపై శ్రీ ఎస్. వి. రంగారావు, నృత్యంపై శ్రీ కోరాడ నరసింహారావు, సంగీతంపై సయ్యద్ పాషాసాహెబ్, సాహిత్యంపై శ్రీ బండ్లమూడి సత్యనారాయణ పత్రాలను సమర్పించారు.

తరువాత వివిధ ఉపసంఘములు ఏర్పాటైనవి.

మండలి సభ్యులు శ్రీ యు తు లు బొండాడ బంగార్రాజుగుప్త, కె. ఎస్. ఆర్. మోహనరావు, వేదాంతం శ్రీరామమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

తొలుత మండలి కన్వీనరు శ్రీ ఎ. విన్నారావు స్వాగతం పలికారు. (స్వ.వి.)

మా ఊరి సమస్య

[ఈ క్రింది మా గ్రామ సమస్య ఎంపికైనవారందరికీ ఒక నెల రోజుల పాటు ఆంధ్రపత్రిక సంపుతామము. పాఠకుల్ని ఎట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో నిరో ఒకటి సందర్భములు. ఈ సమస్య పోస్టుకార్డులపై మాత్రమే వ్రాయ వలెను.]

బ్రాహ్మణ చెరువు

మా వూరికి కరెంటు ఉంది. కాని వీధి దీపాలు సరిగా వెలగవు.

కేదాసి భీమన్న, సాధ్రిగారి కుమారుడు, బ్రాహ్మణ చెరువు, తణుకు తాలూకా, (వ. గో.)

కొలనూరు

భర్తృడ ప్రయిమరీహెల్త్ సెంటరు ఉంది. కరెంటు లేదు. లేడీడాక్టరు కూడా లేరు.

ఆర్. రాజయ్య, ఆర్. పరవయ్యగారి కుమారుడు, కొలనూరు పెదపల్లి తాలూకా, (కరీంనగర్)—505162.

పోతురాయి

మా గ్రామానికి సమీపంలో మహిళా ప్రమాణ కేంద్రం లేదు. బండి మీద 10కిలో మీటరులు ప్రయాణం అవసరం అవుతోంది.

కె. ఎస. కమలమ్మ, పోతురాయి, వయా కిల్లూరు (అనంతపురం)

STEEL AUTHORITY OF INDIA LTD
VISAKHAPATNAM STEEL PLANT

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్, 2వ అంతస్తు, ఏ. పి ఎస్. ఆర్. టి. సి కాంప్లెక్స్, విశాఖపట్టణం—530 020.

Telephone: 64370 (10 lines) Telegrams: VISTEEL Telex No. 0495-334

టెండరు నోటీసు నం. VSP 11 of 1981—82 తేది 21 జులై 1981

ఈ క్రింద తెలిపిన పనులకు అనుభవం గలిగిన కాంట్రాక్టర్ల నిర్ణీత ఫారములలో నుండి దేవ్వేరుగా సీలువేసిన బిడ్డరులు టెండర్లు 21—8—81 సా. 3.00 గంటలవరకు కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంటులో స్వీకరించి అదే రోజు వెంటనే బహిరంగ టెండర్ల సమక్షములో తెరువబడును.

| పని పేరు | ధరావతు మొత్తం | టెండరు డాక్యుమెంటు వెల | పూ

క్రీడారంగం

రష్యాకు హెచ్చు పతకాలు

బుఖారెస్ట్, జులై 27 : ప్రపంచ విశ్వవిద్యాలయాల క్రీడల పోటీలలో ఈతలో అమెరికా, రష్యాలు ఆధిక్య స్థానం కోసం పోటీలు పడుతున్నాయి.

రష్యాకు చెందిన సెర్గెన్ వ్లాసెంకో పురుషుల 200 మీటర్ల ఈతలో స్వర్ణ పతకం పొందాడు. 1500 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలో రష్యాకు చెందిన అలెగ్జాండర్ బాల్ స్వర్ణ పతకం పొందాడు.

ఇంతవరకు ఆయా దేశాలు పొందిన పతకాలు :

రష్యా—23 స్వర్ణ, 23 రజత, 32 కాంస్య పతకాలు.

రుమేనియా—21 స్వర్ణ, 13 రజత, 10 కాంస్య పతకాలు.

అమెరికా—15 స్వర్ణ—9 రజత, 3 కాంస్య పతకాలు.

జెకా—7 స్వర్ణ, 5 రజత, 6 కాంస్య పతకాలు.

ఇటలీ—4 స్వర్ణ, 2 రజత, 2 కాంస్య పతకాలు.

తూర్పు జర్మనీ—3 స్వర్ణ, 6 రజత, 1 కాంస్య పతకం.

పశ్చిమ జర్మనీ—2 స్వర్ణ, 1 రజత, 2 కాంస్య పతకాలు.

బ్రిటన్—2 స్వర్ణ, 2 కాంస్య పతకాలు పొందాయి.

బాపట్లలో మున్సిపల్ ఎన్నికల సంరంభం

బాపట్ల, జులై 27 : బాపట్ల మున్సిపల్ ఎన్నికలకు 209 మంది నామినేషన్లు వేయగా 5 తిరస్కరించబడ్డాయి. 63 మంది పోటీనుండి విరమించారు. 11 వ వార్డులో 12మంది పోటీలో వున్నారు. నాలుగు వార్డులలో ముఖాముఖి పోటీ జరుగుచున్నది. స్త్రీలకు ప్రత్యేకించిన రెండు వార్డులలో ఒకదానిలో 5గురు, ఇంకోదానిలో 4గురు పోటీ చేస్తున్నారు. చిన్నపాలు కేటాయింపు జరిగడంతో ముద్రణాలయాలు రాత్రింబగళ్లు పని మొదలెట్టాయి. ఈసారి అభ్యర్థులలో యువశక్తి ఎక్కువగా ఉంది. మొత్తం బాపట్ల మునిసిపల్ ఓటర్లు 32271. స్త్రీలు 16200 మంది, పురుషులు 16071 మంది. వార్డులు 24. సీట్లు 28 ఒకటి షె. కు, ఒకటి. తి, రెండు స్త్రీలకు కేటాయించబడ్డాయి. మొత్తం పోలింగు స్టేషన్లు 54, ఇద్దరు మాజీ చైర్మన్లు మరల పోటీలో వున్నారు. ఒక మాజీ చైర్మన్ మూడు వార్డులలో నామినేషన్ వేసి మూడింట్లోను ఉపసంహరించుకున్నారు.

ఇది ఇలా ఉండగా కొన్ని వార్డులలో లోని అభ్యర్థులు మేము ఇందిరా కాంగ్రెసు బలపరచినవారము అని చెప్పుకుంటున్నారు. కాని కాంగ్రెసు (ఐ) రాష్ట్ర కార్యదర్శి శ్రీ నన్నపుటెటి కోటేశ్వరరావు ఓపి పారీ పేరఅభ్యర్థులు ఎవరూ లేరని అట్టి వదంతులు నమ్మవద్దని ప్రకటనచేశారు.

ప్రదర్శకులపై పోలీసు చర్య

న్యూఢిల్లీ, జులై 27 : ఇక్కడి విమానాశ్రయం సమీపంలో రాష్ట్రపతి భవనం బయటదేంపుతున్న కారులకు ఆటంకం కలిగించడానికి ప్రయత్నించిన విద్యార్థి ఫెడరేషన్‌కు చెందిన 20 మంది ప్రదర్శకులను తెలిగొట్టడానికి పోలీసులు కొద్దిపాటి బల ప్రయోగం జేశారు.

గుంటూరు సంగీత ప్రియులను పరవశుల్ని చేసిన కచేరి

గుంటూరు, జులై 27 : కల్చరల్ పోరం ఆధ్వర్యాన రవి కదాలాలలో ఈ 19 వ కర్ణాటక సంగీత సభా కార్యక్రమం ఏర్పాటైంది. మధురాను భూతిని ఇచ్చింది. వివిధ పట్టణాలలో 200 పైగా సంగీత సభలలో పాల్గొని విద్వాంసుల ప్రశంసల్ని అందుకున్న మద్రాసుకు చెందిన శ్రీమతి సుగుణా పురుషోత్తమన్ సంగీత కచేరి చేశారు. శ్రీ ఎ. మురళీ కృష్ణ వయొలిన్, శ్రీ ఎస్. గిరిరావు మృదంగం వాయించారు.

శ్రీమతి సుగుణా పురుషోత్తమన్ హంస ధ్వని రాగంలో వినాయక స్తుతితో సభను ప్రారంభించారు. త్యాగరాజు కృతి "ఎవరిని నిర్ణయించితిరా" దేవామృత వర్షిణి రాగంలో గానంచేసి సంగీత మృతాన్ని కురిపించారు. బిలహరి రాగాలాపన అత్యంత రమణీయంగాచేసి అమెస్వీయ రచన 'కనక దుర్గాంబ' భక్తి రస ప్రధానంగా గానంచేశారు. కార్యక్రమం అంతటిలో అత్యంతంగా అందర్ని ఆకట్టుకున్నది తైరవి రాగాలాపన.

ముఖారి రాగం సంక్షిప్తంగా ఆరంభించి ఆస్థానవాద్య కీర్తనను, త్యాగరాజ కృతి "తెలియగరాదా" గౌళి పంతు రాగంలోను గానం చేశారు.

వైణికులు వానుదేవాచార్యులు కృతి "బ్రోచే వారెవరురా" కమాస్ రాగంలో పాడి శ్రోతల్ని ఆనంద పరవశులనుచేశారు. త్యాగ రాజ కృతి "నగుమోము" కార్యక్రమంలో ఉన్నత శిఖరాల్ని అందుకొన్నది.

జయదేవుని అష్టపది లలితతలవంగి అర్థవంతంగా, భావస్ఫోరకంగా, లలితలలితంగా, మృదుమధురంగా ఉంది.

సభా ప్రారంభానికి ముందు కల్చరల్ ఫోరమ్ కార్యదర్శి తమ సంస్థ కార్యక్రమాల్ని వివరించి సంగీత విద్వాంసుల్ని సభకు పరిచయం చేశారు. సంస్థ వ్యవస్థాపకులు శ్రీ సి. వి. ఎన్. ధన్ కార్యక్రమాలకు మెమెంటోలను పంచిపెట్టారు.

మద్రాసు మార్కెట్

శనగనూనె ధర పెంపు

మద్రాసు, జులై 27 : గత వారంలో కురిసిన వర్షాల వల్ల పెట్ట ప్రాంతాలలో వేరుసెనగ వేయడానికి వీలు కలిగింది. అయితే రాబోయే పూసాలలో పరిణామంలో వర్షాలు పడటంపై పంట దిగుబడి ఆధారపడి ఉంటుంది.

త్రిచేంద్రం, వుధాపురం మార్కెట్లకు గత వారం కోరమండల్ వేరుశనగకాయలు వచ్చాయి. వీటి రాకతో వేరుశనగకాయల సంఖ్యలు పెరిగింది.

రట్టైనిలర్కాట్, ఉత్తరలర్కాట్ మార్కెట్లకు రోజూ వేరుశనగకాయలు వస్తున్నందు వల్ల మొదటి సగం వారంలో 40నుండి 50 టన్నులు, రెండవసగం వారంలో 40 టన్నులు వేరుశనగకాయలు నిల్వ అయింది. వారం మొదట్లో 510 మండి 515 రూపాయల ధర పలికింది. వారాంతానికి 520 రూపాయలకు [80 కె. జి.ల బస్తా] చేరింది.

వేరుశనగనూనెకు గిరాకీ ఎక్కువగా ఉండటం, సరఫరా కొంత తగ్గిపోవటంతో నూనె ధర పెరిగింది. క్వింటాలుకు రు. 1400 మండి రు. 1410లకు పెరిగింది.

క్వింటాల్ పామోలిన్ ధర ట్రమ్ము, టాక్సులతో సహా రు. 1430 మండి రు. 1405లకు తగ్గింది.

వేరుశనగనూనెకు కొంత నిల్వడిపు కారణంగా పామోలిన్ నుంచి రిఫైనుతి నూనెకు విడుదలకు ప్రభుత్వ వాణిజ్య సంస్థకు కేంద్రం అనేశించాలి.

మార్కెట్ ధరలు

మద్రాసు, జులై 27: గత వారం మార్కెట్ యార్డులకు వచ్చిన వివిధ రకాలు లియ్యం మొదటి రకం : నెలూరు: 75 కె.జి. రూ. 255—260
రెండవరకం రూ 230—235
ఇయ క్వింటాల్ రూ. 245- 250
పాచి కొత్తది రూ. 275
ఆంధ్ర మున్సూరి 100కె.జి కొత్తది రూ. 290—300
బిల్లూరి రూ. 3.25—4.30
ఉప్పుడు బియ్యం
ఆంధ్ర 100 కె.జి. రూ.270—275
మసూరి 290 305
బిల్లర కె.జి. రూ. 2.90—3.60
తుతక ధాన్యాలు
నల్ల క్వం. రూ 150 —153
జొన్న క్వం. రూ 155—160
రాగి క్వం. రూ. 197
బబ్బెర 100కె.జి రూ. 400 420
శనగపప్పు 100కె.జి రూ 510 520
బిల్ల రధర కిలో రూ 5.40
కందులు క్వం. రూ. 375 410
కందిపప్పు క్వం. రూ 465 545
బిల్లర రధర కిలో రూ. 5.00—5.70
మినుములు క్వం. రూ.305- 330
మినప పప్పు 90 కె.జి. రు. 355 385
బిల్లరధర కిలో రూ. 4.40 4.60
పెసలు క్వం. రూ 390 -460
పెసరపప్పు 90కె.జి. రు. 465—515
బిల్లరధర కిలో రూ. 5.30— 6.00
మిరపకాయలు (కొత్తవి) క్వం.
రూ 1100— 1150
పాత రూ. 1100—1150
బిల్లరధర కె.జి. రూ 11.50
పసుపు లాలుగుంటూరు క్వింటా 750 850
గుంతకల్లు రూ 700— 750
బిల్ల రధర కిలో రూ 9.00—9.50
వెల్లుల్లి క్వం. నైజాం (పెద్దవి)
రు. 430—450
చిన్నవి రు. 320—33
బిల్ల రధర కిలో రు. 4.80—5.00
చింతపండు క్వం.
1980 (పత్యేక క్వం రు. 700—710
1వ రకం రూ. 680— 690
2వ రకం రూ. 650—670
చవక రకం రు. 550—600

నిర్బంధ డిపాజిట్: వృద్ధులకు అవకాశం

న్యూఢిల్లీ, జులై 27 : 70 సంవత్సరాల వయసు నిండిన వ్యక్తులు నిర్బంధ డిపాజిట్ పథకంలో నిల్వ ఉన్న తమ మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి తీసికోవచ్చు. 1981 ఆర్థిక చట్టములోని నిర్బంధ డిపాజిట్ పథకం [ఆదాయపు పన్ను చెల్లింపుదారులు] సెక్షన్ 8 లోని సబ్ సెక్షన్ [1ఎ] క్రింద ఈ అవకాశం లభిస్తుంది.

1981 ఏప్రిల్ 1వ తేదీకి 70 సంవత్సరాలు నిండినవారు ఈ మొత్తాన్ని జూన్ 1వ తేదీన తిరిగి తీసుకొనుటకు అర్హులు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 1981—82లో 70 సంవత్సరాలు నిండే వారికి ఆ మొత్తాన్ని వాపసు తీసికోవడానికిగాని, తిరిగి చెల్లించడానికిగాని 1982 ఏప్రిల్ 1 తరువాత మాత్రమే వీలవుతుంది.

ఈ మొత్తాలను తిరిగి తీసుకోకపోయినట్లయితే నిర్బంధ డిపాజిట్ పథకం మీద కూడా వడ్డీ లభిస్తూనే ఉంటుంది.

1981 (పత్యేక క్వింటాలు)	రూ.	750—770
1వ రకం	రూ	730—740
2వ రకం	రూ.	700—710
కౌళి రకం	రూ.	570- 610
బిల్లరధర	కె.జి.	రూ. 7.00—10.00
బెల్లం క్వం. పెనుగొండ	రూ.	430- 440
మొదటి రకం	రూ.	410. 430
రెండవరకం	రూ	390- 400
బిల్లరధర కె.జి.	రూ	3.60 4.50
గోదావరిరంగు నంచదారు:		
మొదటిరకం క్వం.	రు.	360—320
రెండవరకం	రూ.	340 350
కాకినాడ సాధారణ క్వం. మేలిరకం		550—560
మొదటి రకం	రూ.	500 -510
రెండవ రకం	రు.	450—460
బిల్లరి కిలో	రూ.	6.00
పసుపు		
పేలం క్వం.	రూ.	440—450
ఈరోడ్	రూ	340—350
బిల్లరధర కె.జి.	రూ.	7.50

రేపు విడుదల

ఈబిగురు కేంద్రములలోను ఆటతో ప్రారంభం

విజయవాడ	—	కళ్యాణ చక్రవర్తి
విజయవాడ	—	శేష్ మహాల్ (ఏ.సి.)
విశాఖపట్నం	—	సంగం (ఏ.సి) థియేటర్
గుంటూరు	—	నాజ్ అప్సర (ఏ సి)
గుంటూరు	—	కృష్ణ మహల్
నెల్లూరు	—	రాధా థియేటర్
రాజమండ్రి	—	జయశ్రీ టాకీస్
రాజమండ్రి	—	అప్సర థియేటర్
కాకినాడ	—	క్రౌన్ టాకీస్
కాకినాడ	—	సత్యగౌరి థియేటర్
విజయ నగరం	—	బాలాజి థియేటర్
ఏలూరు	—	శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
భీమవరం	—	కిషోర్ థియేటర్
మచిలీపట్నం	—	శ్రీ వి. హెచ్ లక్ష్మి టాకీస్
తణుకు	—	శ్రీ వెంకటేశ్వర టాకీస్
తాడేపల్లిగూడెం	—	శ్రీలక్ష్మీపాండురంగ థియేటర్
ఒంగోలు	—	శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
అనకాపల్లి	—	శ్రీసత్యన్నారాయణ పిక్చర్ ప్యాలెస్
శ్రీకాకుళం	—	లక్ష్మి థియేటర్
చీరాల	—	నాజ్ థియేటర్
తెనాలి	—	వెంకటేశ్వర టాకీస్
తెనాలి	—	సత్యనారాయణ టాకీస్
గూడూరు	—	S R A. టాకీస్
హైదరాబాదు	—	వెంకటేశ థియేటర్ 70 ఎం ఎం (ఏ.సి)
హైదరాబాదు	—	మీరా థియేటర్ (ఏ.సి)
హైదరాబాదు	—	సత్యం థియేటర్ (ఏ సి.)
సికింద్రాబాదు	—	అజంతా టాకీస్
వరంగల్	—	గిరిజా పిక్చర్ ప్యాలెస్
ఖమ్మం	—	రాఘవ మహల్
నిజామాబాద్	—	జయలక్ష్మి టాకీస్
తిరుపతి	—	రామకృష్ణ టింక్స్
అనంతపూరు	—	రఘువీర్ టాకీస్
కర్నూలు	—	విక్టరీ టాకీస్
కడప	—	లక్ష్మీరంగా పిక్చర్ ప్యాలెస్
నంద్యాల	—	చంద్రశేఖర పిక్చర్ ప్యాలెస్
బళ్ళారి	—	S. S. V. టాకీస్



మెనీ మెనీ థాంక్స్!

Nardene

సూటింగ్స్ & షర్టింగ్స్‌కు అబ్సోల్యూట్ స్టాకిస్టులుగా ఆంధ్రప్రదేశ్‌లో మకుటం షోరూమ్‌గా

మా అశోక్ షోరూమ్

(బట్టల బజార్, గుంటూరు-3)
అవతరణోత్సవానికి ప్రారంభమైనట్లుగా విచ్చేసిన కుటుంబకథా చిత్రాల ప్రఖ్యాత దర్శకులు
శ్రీ కట్టా సుబ్బారావు గారికి
సత్కరించిన శ్రీ గుత్తా వెంకటరత్నం.
శ్రీ చెరుకూరి జనార్దనరావు
(శ్యామ్ ఇంటర్నేషనల్, మద్రాసు) గార్లకు,
నెరోలిన్ సిల్క్ మిల్స్ (బొంబాయి) వారికి,
బుల్లారి దుర్గాప్రసాదరావు
(విజయదుర్గా సిల్క్ ప్యాలెస్, విజయవాడ) గారికి,
టెక్స్‌టైల్స్ కోటింగ్ ఏజెంట్ టి.యన్.పున్నారావు గారికి,
అశేష అభిమానులకు, అందరికీ మా కృతజ్ఞతాభివందనములు.

పుకరాజ్ భూపాజ్,
అశోక్ షోరూమ్

పవరణ :— అశోక్ షోరూమ్ ప్రారంభోత్సవ పత్రికా సంబంధంలో వ్యాసకర్త టి యల్. పున్నారావుకు బదులు టి. యన్. పున్నారావు అని గమనించగలరు.

పుణ్యజనుల కోరికపై
విజయవాడ శ్రీనివాసమహాల్‌లో ఈరోజుండి ప్రతిరోజూ ఉ. 11.30ని. అటుపిమ్మట ప్రతి ఆదివారంలో ఉ. 9 గం & 11.30ని. అటులు కలవు సహోదరులు, తండ్రీ పిల్లలందరూ గానమొనర్చారు ఆదివారికి భవ్యగా మిగిలిన టిక్కెట్లు మగవారికే ఇవ్వబడును.
దేవీదర్శనము







TELUGU KALA VAHINI
SURYARAO PET, VIJAYAWADA-2
కులమతాల చిచ్చుపెట్టి పెరుగుతున్న నేటి సమాజానికి గొడ్డలిపెట్టు "సప్తపది" చిత్రం.
మల్లాది రామకృష్ణ, సెక్రటరీ
కోట రాంబాబు, ఆర్గనైజర్
టి. మల్లికార్జునరావు, అధ్యక్షులు

మనస్సు, మమత్వర శిల్పి అయిన విశ్వనాథుని యశఃకిరీటానికి ఎనలేని కలికితురాయి, తెలుగు చలనచిత్రప్రగతిలో మరొక చక్కని మైలురాయి "సప్తపది"
లంక శివరామకృష్ణ చెప్పి
ఆంధ్రరాష్ట్రవ్యాప్తంగా
ఆంధ్ర పంపిణీదారులు
విశాఖపట్టణం





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Phones: P.B.X: 61247, 61248 & 75667.